## గండి వీరాంజనేయ స్వామిని దర్శించుకున్న మంత్రి మేరుగ నాగార్జున



రాయచోటి, అక్టోబర్ 12ప్రభాతవార్త:

సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున బుధవారం గండిక్షేత్రంలో వీరాంజనేయస్వామిని దర్శించుకున్నారు. ఆలయ అసిస్టెంట్ కమిషనర్ అలవలపాటి ముకుంద రెడ్డి, ఛైర్మెన్ పినుపోలు రాఘవేంద్ర ప్రసాద్‌లు మంత్రికి పూర్ణకుంభ స్వాగతం పలికారు. అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయ చరిత్రను వివరించారు. అనంతరం వేదాశీర్వచనం చేసి స్వామి వారి చిత్రపటంతో పాటు తీర్థప్రసాదాలు అందజేశారు. వీరి వెంట పులివెందుల ఆర్డీవో వెంకటేశులు, జిల్లా ఈడి వెంకట సుబ్బయ్య, జిల్లా స్పోర్ట్స్ అథారిటి రామచంద్రారెడ్డి, తహశీల్దార్ రాజసింహ నరేంద్రలు పాల్గొన్నారు. అదే విధంగా ఎపి టూరిజం ఎక్జిక్యూటివ్ డైరెక్టర్ మల్‌రెడ్డి, ఎస్ఈ పి.ఎస్.మూర్తి, ఈఈ ఈశ్వరయ్య, డైరెక్టర్ బెల్లం ప్రవీణ్‌కుమార్‌రెడ్డిలు స్వామివారిని దర్శించుకున్నారు.


# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

గురువారం 13 అక్టోబర్ 2022


## చోరీలకు పాల్పడుతున్న ముగ్గురు అరెస్టు

### రూ.1.79లక్షలు స్వాధీనం



ముద్దాయిలను అరెస్టుచూపుతున్న సిఐ

పీలేరు, అక్టోబర్ 12 ప్రభాతవార్త :

రాత్రిపూట తాళం వేసిన ఇళ్ళను గుర్తించి, ఇళ్ళల్లోకి ప్రవేశించి చోరీలకు పాల్పడుతున్న ముగ్గురిని అరెస్టు చేసి వారినుంచి రూ. 1.79లక్షలు బంగారు, వెండి స్వాధీనం చేసుకొన్నట్లు అర్బన్ సిఐ మోహన్‌రెడ్డి తెలిపారు. ఆయన కథనం మేరకు పీలేరుతో పాటు వాల్మీకిపురం పట్టణాలలో చోరీలకు పాల్పడుతున్న పాత నేరస్థులు సోమశేఖర్, యుగంధర్‌రెడ్డి, యల్లప్పలను బుధవారం చిత్తూరురోడ్డు రైల్వేగేటు సమీపంలో అరెస్టు చేసి 31గ్రాముల బంగారు. 410గ్రాముల వెండి స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ దాడుల్లో క్రైమ్‌పార్టీ సిబ్బంది విజయ్, అల్తాఫ్, ఆరీఫ్‌లు పల్గొన్నారు.

# సిఎం వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో సంక్షేమ పథకాల వరాల జల్లులు

### ఉపముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ బాషా





కడప, అక్టోబర్ 12 ప్రభాతవార్త :

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం లో అన్ని వర్గాల ప్రజలకు దేశంలో ఎక్కడా లేనివిధంగా అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాల వరాల జల్లులను అందిస్తున్నారని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ అన్నారు. బుధవారం నగరంలోని 30వ డివిజన్ పరిధిలోని కార్పొరేటర్ షేక్ మహ మ్మద్ షఫీ ఆధ్వర్యంలో నాగరాజు పేట-3వ సచివాలయం పరిధిలోని నాగరాజు పేట, హెచ్ పి గ్యాస్ వీధి లోని పలు ప్రాంతాలలో పర్యటన. 46 వ రోజున "గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ బాషా ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపము ఖ్యమంత్రి.. స్థానిక కార్పొరేటర్, నాయకులు, అధికారులతో కలిసి ఆయా వీధుల్లో నివాసాలన్నింటినీ తిరిగారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి.. ప్రభుత్వ పథకాల లబ్దిదారులతో నేరుగా మాట్లాడారు. పథకాల లబ్ధి సమాచారంతో కూడిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సంతకం చేసిన బుక్ లెట్‌ను అం దజేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందు తున్నవారు ప్రభుత్వ పాలనపై సంతృప్తి వ్యక్తం చేయగా.. పలువురు తమ సమస్యలను అంజాద్ బాషా దృష్టికి తీసుకు రాగా.. వెంటనే పరిష్కరించాలని సంబందిత అధికారులకు రెఫర్ చేశారు. రాష్ట్ర ప్రజల సంక్షమం, అభ్యున్నతే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయంగా.. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఏవి ధంగా ప్రజలకు చేరుతున్నాయని.. ఉపముఖ్యమంత్రి ప్రజల ను అడిగి తెలుసుకున్నారు. ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు సంతృప్త స్థాయిలో అందడం.. జగన్ మోహన్ రెడ్డి పారదర్శక పాలనకు అద్దం పడుతోందన్నారు. కార్యక్రమంలో ప్రతి కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తోన్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై లబ్దిదారుల మనోభావాలను తెలుసుకుంటూ ముందుకు సాగారు. అలాగే అక్కడి పీర్ల చావాడిలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో కడప నియోజకవర్గ ప్రజలు, జిల్లా ప్రజలు, రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని ప్రార్థనలు చేశారు. 30వ డివిజన్ కార్పొరేటర్ షేక్ మహమ్మద్ షఫీ తన డివిజన్ పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ను విజయవంతంగా నిర్వహించినందులకు రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి ఎస్ బి అంజాద్ బాషా అభినందించారు. ఈ కార్యక్ర మంలో ఉపముఖ్యమంత్రితో పాటు 30వ డివిజన్ కార్పొరే టర్ షేక్ మహమ్మద్ షఫీ,మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రమణారెడ్డి, వైఎస్ ఆర్సీపి నాయకులు అల్లాహ్ బకాష్, వైకాపా నాయకులు, నాయకురాళ్లు, వివిధ కార్పొరేషన్ ల ఛైర్మన్‌లు, డైరెక్టర్లు, ఇతర నగర కార్పొరేటర్లు,కోఆప్షన్ సభ్యు లు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, కార్యకర్తలు తదిత రులు పాల్గొన్నారు.

## జగనన్న పాలన సంక్షేమ పాలన

### -ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి





సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, హాజరయిన అధికారులు, ప్రజాప్రతినిధులు

రామాపురం.అక్టోబర్ 12 ప్రభాతవార్త

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా జగనన్న పాలన సాగుతోందని రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. స్థానిక ఎంపిడివో సభా భవనంలో బుధవారం మండల అధ్యక్షురాలు గడికోట విజయలక్ష్మి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరు అయ్యారు. ఈ సందర్భంగా జడ్పిటిసి, సర్పంచులు, ఎంపిటిసిలు ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డిని, ఎంపిపి విజయలక్ష్మిని ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మండల సర్వసభ్య సమావేశానికి ప్రతి ఒక్క అధికారి తమ శాఖ యొక్క పూర్తి స్థాయి సమాచారంతో హాజరు కావాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి జగనన్న ఇల్లు ఒక్క రోజులోనే మంజూరు చేయడం జరుగుతుందన్నారు. లబ్దిదారునికి సొంత స్థలం ఉంటే వెంటనే ఇల్లు నిర్మించుకోవచ్చు అన్నారు. కాలేటి వాగు నుంచి రామాపురం మండలంలోని 82 చెరువులకు గాను 41 చెరువులు మరమ్మత్తు చేస్తున్నట్లు ఇరిగేషన్ ఏఈ సభ దృష్టికి తీసుకు వచ్చారు. మిగిలిన చెరువులు కూడా త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. ప్రతి ఇంటికి నీరు అందించాలనే సంకల్పంతోనే రాష్ట్ర ప్రభుత్వం జల జీవనం పథకాన్ని ప్రవేశపెట్టిందని సర్పంచులు ఈ పనులు వేగవంతం చేసి పూర్తి చేయాలన్నారు. మండలంలో రబి కింద హసనాపురం, రాచపల్లి, సరస్వతి పల్లె, గ్రామ రైతులు ఆయా గ్రామాల రైతు భరోసా కేంద్రాలలో ప్రొద్దుతిరుగుడు విత్తనాలు పంపిణీకి సిద్దంగాద ఉన్నట్లు ఎవో నాగమణి సభ దృష్టికి తెచ్చారు. మండలానికి ఎప్పుడూ లేని విధంగా పంట నష్టం పరిహారం కింద రెండు కోట్లు పంటల భీమా కింద 7 కోట్లు మండలంలో రైతులకు అందజేయడం జరిగిందన్నారు. మామిడి తోటలకు పంట నష్టం అందలేదని రాచపల్లె సర్పంచ్ వెంకటరెడ్డి సభ దృష్టికి తీసుకువచ్చారు. విద్యార్థులకు సంబందించిన సర్టిఫికేట్లు మంజూరు చేయడంలో రెవెన్యూ అధికారులు జాప్యం చేస్తున్నారని ఆరోపించారు. మండలంలో నాడు నేడు కింద 52 పాఠశాలలకు గాను 19 అంగన్వాడి కేంద్రాలు మిగిలిన 33 ప్రభుత్వ పాఠశాలలు నాడు నేడు కింద పనులు జరుగుతున్నాయన్నారు. అంగన్వాడీ కేంద్రాలకు స్థలాలు లేకపోవడంతో కొంత నాడు నేడు పనులు జాపకం జరుగుతున్నాయని ఎంఈఓ రామక్రిష్ణుడు సభ దృష్టికి తెచ్చారు. పలువురు శాఖల అధికారులు తమ నివేదికలను సభ దృష్టికి తెచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మానస వెంకటరమణ, ఉపాధ్యక్షుడు రవిశంకర్‌రెడ్డి, తహశీల్దార్ సత్యానందం, ఎంపిడివో హైదర్‌వల్లి, రైతు సలహా మండల చైర్మన్ పెద్దిరెడ్డి, వడ్డె సంఘం డైరెక్టర్ ఆంజనేయులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### డ్వాక్రా సంఘాల నగదు

## రూ.20 లక్షలు గోల్‌మాల్

### ఆర్.పి. లలిత ఇంటి ఎదురుగా డ్వాక్రా మహిళల నిరసన

### మాకు న్యాయం చేయాలంటూ ఆందోళన



ప్రొద్దుటూరు, అక్టోబర్ 12 ప్రభాతవార్త :

ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలోని 29వ వార్డులో 24 డ్వాక్రా గ్రూపు సంఘాలమహిళల నగదును ఆర్.పి. సరిత సుమారు 20 లక్షల రూపాయలు గొల్‌మాల్ చేసిందని, తమకు న్యాయం చేయాలంటూ ఆర్పి లలిత ఇంటి ఎదుట డ్వాక్రా సంఘాల మహిళలు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టి రోడ్డుపై బైఠాయించారు. గత కొన్ని సంవత్సరాలుగా 29 డ్వాక్రా గ్రూపులకు సంబంధించి నగదు లెక్కలు చెప్పమని మహిళలు వెళ్లి అడగగా ఆమె కుటుంబ సభ్యులు మగవారితో తమపై దాడి చేయడం దారుణమని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. మాకు న్యాయం జరిగేంత వరకు ఇక్కడ నుండి వెళ్ళమని రోడ్డుపై బైఠాయించడంతో కొద్ది సేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో రామేశ్వరం రోడ్డులో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. ఇంతలో అక్కడకు చేరుకున్న అసిస్టెంట్ ఎస్పీ ప్రేరణకుమార్ చొరవతో మహళలతో చర్చించి వారిపై దగ్గర లోని పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేస్తే తగిన న్యాయం చేస్తామని మహిళలకు సర్దిచెప్పి రోడ్డుపై నిరసన తెలుపుతున్న మహిళలను పంపించడంతో వివాదం సద్దుమణిగింది.

## జగన్ ప్రభుత్వంలో పేదలకు అనేక సంక్షేమ పథకాలు

### ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు



రైల్వేకోడూరు రూరల్, అక్టోబరు 12 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అద్భుత పథకాలను ఏర్పాటు చేసి పథకాల పట్ల ప్రజలు ఆస్వాదించండని రైల్వేకోడూరు శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. బుధవారం రైల్వేకోడూరు మండలంలోని గంగరాజుపోడు పంచాయతి నందు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని సర్పంచ్ రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రైల్వేకోడూరు శాసన సభ్యులు కొరముట్ల శ్రీనివాసులు, అన్నమయ్య రైతు సలహామండలి ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, ఉపసర్పంచ్ తోట శివసాయితో పాటు వైసిపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం గ్రామాల్లోని మహిళలతో, గ్రామస్థులతో ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందుతున్నాయా లేదా దానిపై పరిశీలనలు చేయండని గడప గడపకు మన ప్రభుత్వాన్ని కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. అయితే రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వానికి ఎటువంటి డోకా లేదని, ఎక్కడికి వెళ్లినా ప్రజలు, గ్రామస్థులు నీరాజనాలు అందిస్తున్నారని అన్నారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రజలు ఒకే ఒక ప్రభుత్వాన్ని ఆస్వాదిస్తున్నారని, ఆ ప్రభుత్వమే వైసిపి ప్రభుత్వమని ఎమ్మెల్యే కొరముట్ల అన్నారు. గ్రామాల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమకు అందుతున్న నగదు పట్ల సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా వైసిపి ప్రభుత్వానికి తిరుగులేని మెజారిటి లభిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పంజం సుకుమార్‌రెడ్డి, ధ్వజారెడ్డి, తోట శివసాయి రామక్రిష్ణ, ముప్పాల హేమనవర్మ, దొమ్మరాజు సుబ్రమణ్యంరాజు, శివశంకర్‌రాజు, సింగమాల కన్నా, రాజారెడ్డి, మల్లు క్రిష్ణారెడ్డి, రమణారెడ్డితో పాటు వైసిపికి చెందిన ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## మురికి కాలువ విషయంలో ఘర్షణ ఒకరు మృతి

### కేసు నమోదు : అర్బన్ సి.ఐ. వెంకటేశ్వర్లు



మృతి చెందిన సుబ్బారెడ్డి వివరాలను సేకరిస్తున్న సి.ఐ.

బద్వేలు అర్బన్, అక్టోబర్ 12 ప్రభాతవార్త :

బద్వేలు మున్సిపాలిటీ పరిధి లోని కాపువీదిలో బుధవారం సాయంత్రం మురుకి కాలవ విషయంలో ఇరువురు మద్య ఘర్షణ జరిగి ఈ ఘటనలో వర్ధిరెడ్డి సుబ్బారెడ్డి అనే వృద్ధుడు మృతి చెందారు. వివరాల్లోకి వెళితే కాపు వీధిలో నివాసం ఉండే వర్ధి రెడ్డి చిన్న సుబ్బారెడ్డి అనే వృద్ధుడు వారి ఇంటిలోని వ్యర్థాలను డ్రైనేజీ కాలువలో వేశారని అక్కడ వున్న రామసుబ్బమ్మ వారి కోడలు మందలించగా మాట మాట పెరిగి ఒకరిపై ఒకరు దాడిచేసుకోగా దాడిలో చిన్న సుబ్బారెడ్డికి తలకు గాయాలయ్యాయి వెంటనే వారిని సీమాంక్ ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకుపోగా తలకు బలమైన గాయం తగలడంతో మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. విషయం తెలుసుకున్న అర్బన్ సిఐ వెంకటేశ్వర్లు ఎస్ఐ కత్తి వెంకటరమణలు సంఘటన స్థలానికి చేరుకుని మృతి చెందిన వారి కుమారుడు ఫిర్యాదు మేరకు వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## ఎర్ర చందనం అక్రమరవాణా చేస్తే కఠిన చర్యలు

### -జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు



మీడియాతో మాట్లాడుతున్న ఎస్పీ హర్షవర్ధన్ రాజు

రాయచోటి.అక్టోబర్ 12 ప్రభాతవార్త

అన్నమయ్య జిల్లా పరిధిలో ఎర్ర చందనం అక్రమ రవాణా చేసే స్మగ్లర్‌లపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు హెచ్చరించారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎర్ర చందనం అక్రమ రవాణా మరియు నాటుసారా నివారణకు అన్ని పోలీస్ స్టేషన్‌ల పరిధిలో విస్తృతంగా వాహనాల తనిఖీతో పాటు విజిబుల్ పోలీసింగ్ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. అలాగే వాహనాలకు ఇన్సూరెన్స్, సిబుక్, లైసెన్స్, ఫిట్‌నెస్ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి విద్యార్థులతో ప్రయాణించేటప్పుడు వాహనాలను అతివేగంగా నడపవద్దని రహదారి భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని డ్రైవర్‌లకు పోలీస్‌లు కౌన్సిలింగ్ ఇస్తున్నట్లు ఎస్పీ తెలియజేశారు. మోటార్ బైక్‌లపై వెళ్లే వారు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, కారులో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ ధరించాలన్నారు. రోడ్డు భద్రతా నియమాలు పాటించని వారిపై కఠినంగా వ్యవహరించాలని పోలీస్‌లు ఆదేశించినట్లు ఆయన తెలిపారు. వాహన డ్రైవర్‌లకు మత్తు వదిలించేందుకు వివిధ పోలీస్ స్టేషన్‌ల పరిధిలో పోలీస్ అధికారులు, సిబ్బంది ఫేస్ వాస్ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. అంతరాష్ట్ర చెక్‌పోస్టులను బలోపేతం చేయడానికి సాయుధ బలగాల నుంచి కూడా సిబ్బందిని పంపిచడం జరిగిందన్నారు. జిల్లాలో ఎర్ర చందనం, నాటుసారా అక్రమ రవాణాకు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపాలని పోలీస్ అధికారులును ఎస్పీ ఆదేశించారు.

## దళితుల అభ్యున్నతికి కృషిచేసిన వైఎస్ఆర్

### రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి మేరుగ నాగార్జున



వేంపల్లె, అక్టోబరు 12, ప్రభాతవార్త :

దళితుల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అభ్యున్నతికి పాటుపడిన ఘనత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్‌దేనని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి మేరుగ నాగార్జున అన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా బుధవారం వైఎస్ఆర్ ఘాట్‌ను ఆయన సందర్శించారు. ముందుగా మండల దళిత నాయకులు ఆయనకు శాలువా కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం పలువురు దళితులు ఆయనకు సమస్యలు విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత వైఎస్ఆర్ దళితుల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అభ్యున్నతికి కృషి చేశారన్నారు. అదే తరహాలో ఆయన తనయుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దళిత సమాజాభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు కన్వీనరు కమతం రాజా, ఫాస్టర్ రవికుమార్, పుల్లయ్య, మాజీ సర్పంచులు ఆర్ ఎల్‌వి ప్రసాద్‌రెడ్డి, నాగ సుబ్బారెడ్డి, తదితర వైఎస్ఆర్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ బీమా పేరుతో ప్రజలను మోసగిస్తున్న అంతర్‌రాష్ట్ర ముఠా వ్యక్తి అరెస్ట్

### - బీమా పేరుతో అమాయక ప్రజలకు బురిడీకొట్టిస్తున్న వైనం..

### - క్యూఆర్ లింకుల ద్వారా లక్షల రూపాయలు కాజేసిన ముఠా

### - 9 బ్యాంకులకు చెందిన రూ.7.34లక్షల రూపాయలు ఫ్రీజ్

### - మాయమాటలు నమ్మి మోసపోవద్దు - విలేకరుల సమావేశంలో ఎస్పీ అన్బురాజన్

కడప క్రైం, అక్టోబరు 12, ప్రభాతవార్త:

వైఎస్ఆర్ బీమా పేరుతో ప్రజలను మోసం చేస్తున్న దేశ వ్యాప్త ముఠాకు చెందిన అంతర్ రాష్ట్ర ముఠాలోని సభ్యుడు పి.వెంకటేష్‌ను కడప వన్‌టౌన్ పోలీసులు అరెస్టు చేశారు. గడిచిన 2 నెలల కాలంలో జిల్లాలో ఒక పథకం ప్రకారం కోవిడ్-19 సందర్భంగా మరణించిన వ్యక్తుల ఆధారాలు సేకరించి వారి బంధువులకు ఓటీపీలు పంపి అమాయకుల బ్యాంకు ఖాతాల నుంచి లక్షల రూపాయలు కాజేసిన ముఠా వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎస్పీ అన్బురాజన్ తెలిపారు. స్థానిక పోలీసు కార్యాలయంలోని పెన్నార్ కాన్ఫరెన్స్ హాలులో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఖాజీపేట మండలం మిడుతూరుకు చెందిన వెంకటేష్ అనే వ్యక్తి మరికొందరితో కలిసి కోవిడ్-19తో మృతి చెందిన వారి వివరాలు సేకరించి వారి బంధువులకు ఫోన్ చేసి తాము కలెక్టర్ కార్యాలయం నుంచి ఫోన్ చేస్తున్నామని వైఎస్ఆర్ బీమా పథకం ద్వారా మృతి చెందిన వారికి ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లిస్తున్నట్లు తెలిపి వారిని మభ్యపెట్టి వారి బ్యాంకు ఖాతాల నుంచి లక్షలు కాజేశారన్నారు. బాధితుల పిర్యాదు మేరకు కడప నగరానికి చెందిన రమణారెడ్డి, నిర్మల, సునీత, ఖాజీపేటకు చెందిన నాగవేణి, పెండ్లిమర్రికి చెందిన విగ్నేశ్వరి, కృష్ణచైతన్య, ప్రొద్దుటూరుకు చెందిన జింక హరిత, బద్వేలుకు చెందిన ఆదిలక్ష్మిలు ఈ ముఠా చేతిలో సుమారు రూ.9లక్షల పైచిలుకు మోసపోయారని తన దృష్టికి వచ్చిందన్నారు. ఈ విషయమై కడప వన్‌టౌన్ పోలీసుస్టేషన్‌లో సీఐ నాగరాజును ఆదేశించడంతో బాధితుల ఫిర్యాదు మేరకు ఈనెల 6వ తేదీ కేసు నమోదు చేసి విచారణలో భాగంగా ఏఎస్పీ తుషార్ డూడి ఆధ్వర్యంలో కడప డీఎస్పీ పర్యవేక్షణలో సీఐ నాగరాజు, కడప సైబర్ క్రైం టీంల సహాయంతో ఈ కేసును చేధించి ఈ మోసానికి పాల్పడిన ముద్దాయి కడప-తాడిపత్రి రహదారి ఇర్కాన్ సర్కిల్‌లో అరెస్టు చేయడం జరిగిందన్నారు. పోలీసుల విచారణలో అనేక విస్తుపోయే విషయాలు వెల్లడైనట్లు ఎస్పీ తెలిపారు. ముద్దాయి మరికొందరితో కలిసి ఢిల్లీలో ఓ కాల్ సెంటర్ నడుపుతూ సదరు ముఠాలో ప్రధాన వ్యక్తులకు తన సమాచారం మేరకు వివరాలు సేకరించి మోసగించినట్లు ఎస్పీ తెలిపారు. ఈ కేసును చేదించిన సిబ్బందికి అభినందించి రివార్డులు అందజేస్తామన్నారు. విలేకరుల సమావేశంలో ఏఎస్పీ, డీఎస్పీ, సిబ్బంది పాల్గొన్నారు.

## లైబ్రరీల సేవలు ప్రజలకు చేరువ కావాలి

### - ఛైర్‌పర్సన్ లింగాల ఉషారాణి..





కడప కార్పొరేషన్, అక్టోబరు 12, ప్రభాతవార్త:

జిల్లాలోని లైబ్రరీలు ప్రజలందరికీ మెరుగైన సేవలు అందించాలని వైఎస్ఆర్ జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్‌పర్సన్ యల్.ఉషారాణి పేర్కొన్నారు. బుధవారం స్థానిక సీపీ బ్రౌన్ మెమోరియల్ గ్రంథాలయంలో గ్రంథాలయ ఉద్యోగుల జిల్లా సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రంథాలయాల పనితీరును, అందిస్తున్న సేవలపైన సమీక్ష చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రంథాలయాల అభివృద్ధి కొరకు ప్రతి ఒక్కరూ అంకిత భావంతో పని చేయాలని కోరారు. జిల్లాలోని అన్ని శాఖా గ్రంథాలయాలకు సొంత భవనాలు ఏర్పాటుకు అధిక ప్రాముఖ్యతను ఇస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పరంగా, దాతల ద్వారా స్థల సేకరణ చేయాలని ఆమె కోరారు. గ్రంథాలయ అభివృద్ధికి ముఖ్యమైన లైబ్రరీ సైన్స్ బకాయిల వసూలుకు ప్రతి ఉద్యోగి కృషి చేయాలన్నారు. ప్రతి ఉద్యోగి లైబ్రరీ చుట్టూ ఉన్న పాఠశాలలకు వెళ్లి సభ్యత్వ నమోదు చేపట్టాలని ఆదేశించారు. ప్రతి నెల మొదటి శనివారం, ఆదివారం మనం - మన గ్రంథాలయ పుస్తక ప్రదర్శన ప్రతి ఆదివారం చదవడం మాకిష్టం, నవంబరులో జరిగే గ్రంథాలయ వారోత్సవాలను ఘనంగా నిర్వహించాలని పేర్కొన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి అమీరుద్దీన్, కార్యక్రమ పర్యవేక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి అమీరుద్దీన్, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసాచారి, జిల్లా కేంద్ర గ్రంథాలయ సిబ్బంది, జిల్లాలోని గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆసుపత్రి సిబ్బంది ఓకే..మెడికల్ ఆఫీసర్ ఎక్కడ!

### - ఆసుపత్రి ఆకస్మిక తనిఖీలో డీఎల్‌డీవో



తంబళ్లపల్లె, అక్టోబరు 12, ప్రభాతవార్త:

మారుమూల గ్రామాల్లో నిరుపేద రోగులు వైద్యం కోసం కోసువారిపల్లెలో ఏర్పాటు చేసిన పీహెచ్‌సీని డీఎల్‌డీవో బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. అయితే ఆసుపత్రిలో సిబ్బంది మొత్తం హాజరైనా మెడికల్ ఆఫీసర్ లేకపోవడం విచారకరం. అనంతరం ఆయన వైద్య సిబ్బందితో సమీక్ష జరిపి వర్షాకాలంలో వచ్చే అంటు వ్యాధులు నివారణకు తీసుకుంటున్న చర్యలపై ఆరా తీశారు. వైద్య సిబ్బంది ఈ మధ్య కాలంలో విజృంభిస్తున్న మలేరియా, డెంగీ, విష జ్వరాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు.గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుకు సంబంధిత కార్యదర్శులు, సర్పంచులు, ఎంపీటీసీలు సహకారంతో చర్యలు చేపట్టాలని సూచించారు. పారిశుద్ధ్యంపై నిర్లక్ష్యం వహిస్తే కఠినంగా వ్యవహరించాలని ఎంపీడీవోకు ఆదేశాలు జారీ చేశారు. ఆయన వెంట ఎంపీడీవో ఆనంద్‌కుమార్, సర్పంచ్ విజయలక్ష్మి, కార్యదర్శి నరసింహులు, సీహెచ్ఓ సుమతి, ఎంపీహెచ్ఈవో వెంకటరమణ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రారంభమైన ట్రిపుల్‌ఐటీ అడ్మిషన్ల ప్రక్రియ

IVలో

# సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా సిఎం జగన్ పాలన

## రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి

**చిన్నమండెం, అక్టోబర్ 12ప్రభాతవార్త:**



అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా సిఎం జగన్ పాలన సాగిస్తున్నారని వైఎస్సార్‌సిపి జిల్లా అధ్యక్షుడు, రాయ చోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. గడప గడపకు మన ప్రభు త్వం కార్యక్రమాన్ని బుధవారం చిన్నమండెం మండలం చిన్నమండెం సచివా లయం-1 పరిధిలోని సంత బజారు, అరబ్ వీధి, అలఫ్ ఖాన్ వీధిలతో జడ్పీ మాజీ వైస్ ఛైర్మెన్ దేవనాథరెడ్డితో కలసి శ్రీకాంత్‌రెడ్డి ఇళ్లల్లు తిరిగి పథకాల అమలును వివరిస్తూ ప్రజా సమస్యలను తెలుసుకుంటూ ప్రజలతో మమేక మయ్యారు. చిన్నమండెం సచివాలయం-1 పరిధిలో నిర్వహించిన గడప గడప కు మన ప్రభుత్వం కార్యక్రమానికి విశేష స్పందన లభించింది.

**ఆత్మీ స్వాగతం పలికిన మైనార్టీలు :**

గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి విచ్చేసిన శ్రీకాంత్‌రెడ్డి, దేవ నాథరెడ్డిలకు చిన్నమండెం మైనార్టీ ప్రజలు ఆత్మీయ స్వాగతం పలికారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ 4 శాతం రిజర్వేషన్లు కల్పించారని, మైనార్టీల సంక్షేమం కోసం జగన్ ప్రభుత్వం కృషి చేస్తోందని, ఉర్దూభాషను రెండవ అధికారక భాషగా చేశారని, మసీదులలో పని చేస్తున్న మౌజం, ఇమామ్‌లకు గౌరవ వేతనాలు అందించారంటూ మైనార్టీలు హర్షం వ్యక్తం చేశారు.

**వర్షంలోనూ గడప గడపకు మన ప్రభుత్వం :**

ఒక వైపు వర్షం పడుతున్నా లెక్కచేయకుండా శ్రీకాంత్‌రెడ్డి, దేవనాథరెడ్డిలు ఇంటింటికి వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలను పరిష్క రిస్తామని శ్రీకాంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ సంజీర్ అహ మ్మద్, మండల వైస్ ఎంపిపి ఎజాస్ అలీఖాన్, రాష్ట్ర బిసి కార్పొరేషన్ డైరెక్టర్ రమణ, సర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడు ముసల్‌రెడ్డి, కోఅప్షన్ సభ్యుడు గౌస్‌సాబ్, ఎంపిటిసిలు రమేష్, వెంకటప్ప నాయుడు, సర్పంచ్‌లు లక్ష్మీరెడ్డి, అఫ్రోజ్, మాజీ సర్పంచ్ సలీం, నాయకులు జహీర్ ఖాన్, బురాన్ ఖాన్, ఏకా, సుదర్శన్ బాబు, నాగశేషారెడ్డి, సజాద్, జయశంకర్‌రెడ్డి, జాబిద్, సుబ్బారెడ్డి, అన్వర్, శివారెడ్డి, గురివిరెడ్డి, ఖాజాఖాన్, మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీలు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్తు సమస్యల పరిష్కారంపై డయల్ యువర్ ఎస్ఈ

**కడప ఏడురోడ్లు, అక్టోబరు 12, ప్రభాతవార్త:**

వైఎస్ఆర్ కడప జిల్లా విద్యుత్తు ఎస్ఈ ఆధ్వర్యంలో గురువారం డయల్ యువర్ ఎస్ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. విద్యుత్తు వినియోగదారులు తమ సమస్యలను ఉదయం 1 గంటల నుంచి 12 గంటల వరకు 08562-242457 నంబరు ద్వారా వైఎస్ఆర్ జిల్లా విద్యుత్తు శాఖాధికారికి తెలియజేయాలని ఎస్ఈ మునిశంకరయ్య కోరారు. తాను అందుబాటులో ఉంటానని తెలిపారు. విద్యుత్తు వినియోగదారులు తమ ఇంటి వద్ద నుంచి పై నెంబరుకు ఫోన్ చేసి విద్యుత్తు సంబంధిత సమస్యలను పరిష్కరించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# లక్ష్యంతో విద్యను అభ్యసిస్తే విజయం మీదే



**కడప ఎడ్యుకేషన్, అక్టోబరు 12, ప్రభాతవార్త:**

విద్యార్థుల చదువే తల్లిదండ్రులకు ఆస్తి. విద్యకు మించిన ఆస్తి మరొకటి లేదు. విద్యార్థుల ఉన్నత చదువులకు వారి పేదరికం అడ్డు కారాదు అన్నదే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి డా.అంబవరం ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం కడప నగరంలోని ప్రాథమిక పాఠశాల మున్సిపల్ ఉన్నత పాఠశాల, మున్సిపల్ ఉన్న త పాఠశాల సాయిపేటను జిల్లా ఎస్‌ఎస్‌ పీవో సందర్శించారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తూ ఎన్నో విద్యా సంస్కరణలు ప్రవేశపెట్టడం జరిగింది. ప్రధానంగా మనబడి నాడు- నేడు, జగనన్న విద్యా కానుక, జగనన్న అమ్మఒడి, జగనన్న గోరుముద్ద లాంటి బృహత్తర కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు వారి ఉన్నత చదువులకు పేదరికం అడ్డు కారాదు అనే సదుద్దేశంతో ఇలాంటి గొప్ప కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం జరిగింది. ప్రతి విద్యార్థి లక్ష్యం మూడు విధాలుగా నిర్ణయించుకోవాలని అందులో మొదటి లక్ష్యంగా ప్రతి విద్యార్థి వారు చదివే పాఠశాలకు అక్కడ ఉండే ఉపాధ్యాయులకు, మీరు నివాసం ఉండే గ్రామానికి మీ తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తెచ్చే విదంగా ఉండాలని, 2వ లక్ష్యంగా మీరు ఒక ఉన్నతమైన స్థానంలో స్థిరపడిన తరువాత మళ్లీ ఇదే పాఠశాలకు ముఖ్య అతిథిగా విచ్చేసి అక్కడున్న విద్యార్థులనుద్దేశించి ప్రసంగించాలి. 3వ లక్ష్యంగా ప్రతి విద్యార్థి ఒక ఉన్నతమైన స్థానంలో స్థిరపడిన తరువాత మీరు పెట్టే సంతకం ఒక ఆటోగ్రాఫ్ కావాలని అటువంటి ఉన్నతమైన లక్ష్యాలను నిర్దేశించుకోవాలని అటువంటి లక్షణ సాధనకై కష్టపడి కాకుండా ఇష్ట పడి చదవాలని ఆ ప్రయత్నంలో సఫలీకృతం అవుతారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఉప విద్యాశాఖాధికారి రాజ గోపాల్‌రెడ్డి, ఎస్‌టీయూ టీచర్స్ అసోసియేషన్ కోశాధికారి ఇలియాస్ బాషా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో తటస్థంగా ఉండాలని నిర్ణయం

**కడప ఎడ్యుకేషన్, అక్టోబరు 12, ప్రభాతవార్త:**

ఏపీటీఎఫ్ 1938 ఉమ్మడి కడప జిల్లా శాఖ టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తటస్తంగా ఉండాలని తీర్మానించుకున్నారు. బుధవారం కడపలోని ఏపీటీఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రామసుబ్బయ్య, సీవీ ప్రసాద్ మాట్లాడుతూ ఏపటీఎఫ్ కార్యకర్త పోటీ చేయనందునే తటస్థ వైఖరికి తీర్మాణం చేసినట్లు తెలిపారు. జులై 9 నాటి కార్యవర్గంలో తీర్మాణం చేసినట్లు తెలిపారు. పాఠశాలల్లో ఎన్నికల ప్రచారాన్ని నిశేధించాలని అధికారులను కోరారు. అన్నమయ్య జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అలీఖాన్, చెంగల రెడ్డి మాట్లాడుతూ టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో నిబద్ధతగా ఉండాలన్న ఆశయంతోనే తటస్థంగా ఉంటున్నట్లు తెలి పారు. ప్రస్తుత తరుణంలో ఎన్నికల తటస్థం రాబోయే ఎన్నికలకు కార్యకర్తలను సన్నిద్ధం చేయడం కోసమనే తెలిపారు. సమావేశంలో ఏపీటీఎఫ్ జిల్లా నాయకులు ఈశ్వర చంద్ర, వెంకట సుబ్బయ్య, బీఎస్‌వీ ప్రసాద్, సత్యనారా యణ పాల్గొన్నారు.

# బహిరంగప్రదేశాల్లో మద్యం సేవిస్తే చర్యలు తప్పవు

## ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి

**రైల్వేకోడూరు, అక్టోబరు 12, ప్రభాతవార్త:**

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే చర్యలు తప్పవని ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి హెచ్చరించారు. బుధవారం ఆయన పలు బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న వ్యక్తులపై దాడులు చేసి అదుపులోకి తసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. స్త్రీలు, యువకులు, చిన్న పిల్లలు తిరిగే ప్రదేశాల్లో మద్యం ప్రియులు మద్యం సేవించరాదని, ఎక్కడైనా ప్రజలు సంచరించని ప్రదేశాల్లో సేవిం చాలన్నారు.

# చెకుముకిని విజయవంతం చేయండి : జెవివి

**ప్రొద్దుటూరు, అక్టోబర్ 12, ప్రభాతవార్త**



జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సమగ్ర శిక్షా అభియాన్ సహకారంతో 8, 9, 10వ తరగతుల విద్యార్థులలో చెకుముకి సంబ రాలు 2022 ను నిర్వహిస్తోందని జన విజ్ఞాన వేదిక నాయకులు, ప్రైవేటు స్కూల్ యాజమాన్యం సంయుక్తంగా తెలియ జేశారు. ఈ సందర్భంగా చెకుముకి సంబరాల కరపత్రాలను బుధవారం స్థానిక హోమస్ పేటలోని ఆర్థో హాస్పిటల్ నందు విడుదల చేశారు. జెవివి పట్టణ అధ్యక్షుడు మురళిగుప్త, ప్రైవేట్ స్కూల్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాలసుబ్బారెడ్డి మాట్లాడుతూ అన్ని స్కూల్స్ నందు చెకుముకి పాఠశాల స్థాయి పరీక్ష అక్టోబర్ 28వ జరుగుతుందని, మండల స్థాయిలో నవంబర్18వ తేదీన, జిల్లా స్థాయిలో డిసెంబర్ 10,11 తేదీల్లో, రాష్ట్ర స్థాయిలో జనవరి7,8 తేదీల్లో జరుగుతుందని తెలిపారు. కావున ప్రతి పాఠశాలలో చెకుముకిని నిర్వహించాలని అన్నారు. ఈ పరీక్షద్వారా విద్యార్థులలో మేధస్సు పెరుగుతుందని, అనాలసిస్, ఆలోచించే తత్వం పెరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో ప్రైవేట్ యాజమాన్యం ప్రభాకర్ రెడ్డి, జెవివి జిల్లా చెకుముకి కో కన్వీనర్ జ్యోతి ప్రకాష్, నాయకులు గోపీనాథ్ రెడ్డి, తవ్వాసురేష్, డాక్టర్ శివారెడ్డి, పోలంకి శ్రీరాములు, డాక్టర్ మురుకుటి సూర్య నారాయణ రెడ్డి, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

# మొరాయించిన ద్విచక్రవాహనం



**ప్రొద్దుటూరు, అక్టోబరు 12, ప్రభాతవార్త:**

ప్రొద్దుటూరు టౌన్ శ్రీనివాసనగర్‌కు చెందిన లక్ష్మీరెడ్డి ప్రొద్దుటూరులోని సుజికి షోరూం నందు సుజికి ఆక్సెస్ 125 బైకును 9 నెలల కిందట రూ.లక్ష ఆరువేలకు కొనుగోలు చేశాడు. కొన్న 10 రోజుల నుంచి బండికి ఏదో ఒక సమస్య వస్తూనే ఉందని, దావలో నిలబడి ఇబ్బందులకు గురి చేయడం జరుగు తుండడంతో షోరూం యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లాడు. అయినా వారు రోజూ ఏదో ఒక మాటలు చెప్పి పంపించడం, తిప్పించుకోవడం చేస్తున్నారని వాహన దారుడు లక్ష్మీరెడ్డి మీడియా ఎదుట వాపోయాడు. ఈ మోడల్ కొన్న ప్రతి ఒక్కరూ ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు. ఇప్పటికైనా తనకు న్యాయం చేయాలని, ఈ మోడల్ కొనే వాహనదారులు కూడా గమనించాలని ఆయన విజ్ఞప్తి చేశాడు.

# ఆయుస్మాన్ భారత్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



**తంబళ్లపల్లె, అక్టోబరు 12, ప్రభాతవార్త:**

ఆయుస్మాన్ భారత్ కార్యక్రమాన్ని విజయవంతం చేసి ప్రతి ఒక్కరికి హెల్త్‌కార్డులు అందడానికి సహకరించాలని డివిజనల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ లక్ష్మీపతి పిలుపునిచ్చారు. ఎంపీడీవో ఆనంద్‌కుమార్ ఆధ్వర్యంలో అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాలని అధికారులకు సూచించారు. కార్యాలయ సిబ్బంది పనితీరు సంతృప్తికరంగా ఉన్నా ఇదే స్ఫూర్తితో రాబోయే రోజుల్లో సైతం సచివాలయ సిబ్బంది గ్రామాల్లోని సమస్యలపై జల్లెడ పట్టి పరిష్కార మార్గాలు అన్వేషించాలన్నారు. ఎంపీడీవో ఆనంద్‌బాబు పనితీరును కొనియాడారు. ఈ సమీక్షలో సచివాలయ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# పంటల నమోదు కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేయాలి

**కడప, అక్టోబర్ 12 ప్రభాతవార్త :**

వైఎస్ఆర్ జిల్లాలో మొత్తం 36 మండలాలలో ఖరీఫ్ 2022 సీజన్ లో పంటల నమోదు కార్యక్రమం ఆగష్టు నెలలో ప్రారంభించి సెప్టెంబర్ నెల చివరికి ముగించడం అన్నది ఈ పంటల నమోదు కార్యక్రమం ఆరంభం నుంచి వైఎస్ఆర్ జిల్లా రాష్ట్రంలో ప్రదమ స్థానంలో నిలిచింది అంతే కాకుండా పంట ప్రమాణీకరణ విఏఏ మరియు విఆర్ చేసేటప్పుడు కూడా వైఎస్ఆర్ జిల్లా రాష్ట్రం స్థానంలో నిలిచింది. వైఎస్ఆర్ జిల్లాలో ఖరీఫ్ సీజన్ లో వ్యవసాయ మరియు ఉధ్యన పంటల సాధారణ విస్తీర్ణం 264664 ఎకరాలు గాను 381422 ఎకరాల్లో పంట నమోదు చేయబడినది. ముందస్తు వర్షాల కారణంగా రైతులు అధికంగా ప్రత్తి, సోయచిక్కుడు మరియు మినుము పంటలను సాగు చేశారు. గ్రామస్థాయిలో విఏఏ/విహెచ్ఏ/విఎస్ఏ లు పంట నమోదు ను వేగంగా జాగ్రతగా సరైన సమయానికి చేయడం జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్ఆర్ జిల్లా రాష్ట్రం లో ప్రథమ స్థానంలో నిలిచింది. తదుపరి పంట ప్రమాణీకరణ నందు విఏఏ, విహెచ్ఏ, విఎస్ఏ మరియు విఆర్ఓ స్థయిలలో కూడా ప్రభుత్వం నిర్దేశించిన గడువు లోనే ముగించారు. ఇందులో కూడా ప్రధమ స్తానంలో నిలిచింది. ఇప్పటి వరకు 379254.82 ఎకరాలలో ప్రమాణీకరణ పూర్తి చేశారు. ఇప్పటి వరకు 346121.58 ఎకరాలలో ఈ-కేవైసి పూర్తిచేసి రాష్ట్రం లో ప్రదమ స్తానంలో నిలిచారు. నిరంతరం జిల్లా కలెక్టర్ వైఎస్ఆర్ జిల్లా వారి పర్యవేక్షణ ద్వారా ఇది సాధించడం అయినది. వ్యవసాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ మరియు జిల్లా వ్యవసాయ అధికారి వారి సూచనలు మేరకు ప్రతి రైతుభరోసా కేంద్రం నందు ఈ పంట నమోదు చేసిన రైతు వివరాలను పొందుపర్చటమైనది ఈ వివరాలలో, సక్రమంగా ఉన్నాయా లేదా అని రైతులు పరిశీలించుకోవచ్చు. పంట నమోదు వివరాలను రిజిస్టర్ లో పొందు పర్చి రైతు సంతకంను కూడా అధికారులు పొంది ఉన్నారు పంట నమోదు ధృవీకరణ పత్రంని రైతులకు అందచేశారు.

# అర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్శిటీలో ముగిసిన రెండో విడత యాడ్ సెట్ ప్రవేశాలు

**కడప, వైవీయూ, అక్టోబర్ 12 ప్రభాతవార్త :**

కడప నగరంలోని డాక్టర్ వైయస్సార్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయం లో బుధవారం నిర్వహించిన రెండో విడత కౌన్సెలింగ్ ప్రక్రియ ముగిసింది.యాడ్ సెట్ 2022-23 కన్వీనర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఈ.సీ సురేంద్ర నాథ్ రెడ్డి %ం% యాడ్ సెట్ కమిటీ ఛైర్మన్ %ం%యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ మునగాల సూర్య కళావతి మార్గ దర్శనం లో జరిగిన ఈ కౌన్సెలింగ్ కు స్పందన వచ్చింది. బీఎఫ్ఏ లో పెయింటింగ్, ఫొటోగ్రఫీ, ఇంటీరియర్ డిజైన్, యానిమేషన్, అప్లైడ్ ఆర్ట్, శిల్పం కోర్సుల్లో ప్రవేశాలు కల్పించారు. అనంతరం ప్రవేశాలు పొందిన విద్యార్థులకు ప్రవేశపత్రాలను అధికారులు అందజేశారు.

# జర్నలిజంలో పోస్టు గ్రాడ్యుయేషన్ డిప్లమో కోర్సులు

**వైవీయూ జర్నలిజం శాఖ ఆధ్వర్యంలో నిర్వహణ**

**అనుమతులు ఇచ్చిన వైవియూ ఉపకులపతి ఆచార్య మనుగల సూర్యకళావతి**

**కడప, వైవీయూ, అక్టోబర్ 12 ప్రభాతవార్త :**

వేమన విశ్వవిద్యాలయం జర్నలిజం శాఖ ఆధ్వర్యంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ డిప్లొమా ఇన్ పబ్లిక్ రిలేషన్ (పీజీడీపీఆర్) మరియు పోస్ట్ గ్రాడ్యుయేషన్ డిప్లొమా ఇన్ తెలుగు జర్నలిజం (పీజీడీటీజే) కోర్సుల నిర్వహణకు అనుమతి లభించింది. ముద్రణ, దృశ్య శ్రవణ మాధ్యమాలలో, ప్రభుత్వ , ప్రైవేట్, కార్పొరేట్ కంపెనీలలో ప్రజా సంబంధాల అధికారులు, మీడియా కన్సల్టెంట్‌లుగా చేరేందుకు విద్యార్థు లకు పీజీ డిప్లమో సర్టిఫికెట్ ఉపయోగం ఉంటుంది. ఈ నేపథ్యంలో విశ్వవిద్యాల య ఉప కులపతి ఆచార్య మునగల సూర్య కళావతి, కులసచివులు ఆచార్య దుర్భాక విజయరాఘవ ప్రసాద్ ప్రత్యేక శ్రద్ధతో కొత్త కోర్సులు అందుబాటులోకి తీసుకువచ్చారని వైవీయు జర్నలిజం అండ్ కమ్యునికేషన్ శాఖ సమన్వయకర్త డా.తమ్మినేని శ్యామ్ స్వరూప్ తెలిపారు. 2022- 23 విద్యా సంవత్సరం నుంచి విద్యార్థులకు ఈ కోర్సుల్లో ప్రవేశాలు కల్పించనున్నామని తెలిపారు. ఏడాది కాలవ్యవధి, రెండు సెమిస్టర్లు కలిగిన డిప్లమా కోర్సులలో ప్రవేశానికి ఏదేని డిగ్రీ ఉత్తీర్ణులైన అభ్యర్థులు అర్హులు. ప్రవేశం పొందగోరే అభ్యర్థులకు ఎలాంటి వయో పరిమితి లేదు. ప్రతి కోర్సులోనూ సీట్లు 50కి పరిమితం చేశారు. కోర్సు రుసుము రూ. 6000గా నిర్ణయించామన్నారు. రెండు డిప్లమా కోర్సులకు ప్రవేశాల నోటిఫికే షన్ యోగి వేమన విశ్వవిద్యాలయం ప్రవేశాల సంచాలకులు ఆచార్య కె.గంగయ్య కార్యాలయం నుంచి త్వరలోనే వెలుపడుందన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు దర ఖాస్తు చేసుకునేందుకు సన్నద్ధంగా ఉండాలని ఆయన తెలిపారు. ఆసక్తిగల అభ్య ర్థులు 9848375467, 8008006630 సెల్ నంబర్లను సంప్రదించాలని ఆయన సూచించారు.

# మహిళలు ఆర్థికంగా ఉన్నత స్థాయికి ఎదగాలి

## ఉపసర్పంచ్ తోట శివసాయి

**రైల్వేకోడూరు రూరల్, అక్టోబరు 12 ప్రభాతవార్త**



రైల్వేకోడూరు నియోజకవర్గంలోని మహిళలు ఆర్థికంగా ఉన్నత స్థాయికి ఎదగాలని స్వశక్తితో తమ కుటుంబాలను అభివృద్ధిపథంలో నడిపించాలని రైల్వేకో డూరు ఉపసర్పంచ్ తోట శివసాయి అన్నారు. బుధవారం పట్టణంలో ఒక స్వ చ్ఛంద సేవాసంస్థ ఏర్పాటు చేసిన కుట్టు నేతల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న తోట శివసాయి, మహిళలు, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏర్పాటు చేసిన సంక్షేమ ఫలాల్లో పాలు పంచుకోవాలని, ముఖ్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి బా ్యంకులు రుణ మేళా ద్వారా ఆర్థిక లావాదేవీలతో తమ కుటుంబాలను ఆర్థికంగా ఎదిగేవిధంగా కృషి చేసుకోవాలని అన్నారు. ప్రధానమంత్రి ద్వారా ముద్రాలోను ఏర్పాటు చేశార ని, బ్యాంకింగ్‌లు, ఆన్‌లైన్ బ్యాంకింగ్ ద్వారా సంబంధిత మహిళలు ఆర్థికంగా ఎదిగేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతిఒక్క పథకాన్ని మహిళలకే అప్పజెప్పారని తోట శివసాయి పేర్కొన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు పార్థసారథి, ఐసిడిఎ స్ అధికారిని మారెళ్ల రాజేశ్వరమ్మ, మహిళలు చంద్రకళ, మణెమ్మ, పుష్ప చాంది ని, కళ్యాణి, తదితర మహిళలు పాల్గొని అనంతరం ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఉపసర్పంచ్ తోట శివసాయిని పూలమాలతో ఘనంగా సన్మానించారు.

# కార్యకర్తలకు అండగా తెదేపా



**వేంపల్లె, అక్టోబరు 12, ప్రభాతవార్త :**

తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటుందని ఎమ్మెల్సీ రవీంద్రారెడ్డి అన్నారు. వేంపల్లె మండలంలోని కత్తులూరు గ్రామానికి చెందిన తెదేపా కార్యకర్త వెంకట శివుడు ఇటీవల మృతిచెందాడు. దీంతో బుధవారం ఆయన కుటుంబాన్ని ఎమ్మెల్సీ బీటెక్ రవి, ఇతర నాయకులు పరామర్శించారు. ఎలాంటి సహాయ, సహకారాలు కావాలన్నా తన దృష్టికి తేవాలని కోరారు. కత్తులూరు గ్రామానికి చెందిన తెలుగుయువత మండల కన్వీనరు మల్లికార్జున గాయపడ్డారు. దీంతో ఆయనను కూడా ఎమ్మెల్సీ పరామర్శించారు. ఈయన వెంట మండల కన్వీనరు రామమునిరెడ్డి, రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టరు మహమ్మద్ షబ్బీర్, బాలస్వామిరెడ్డి, ముతుకూరు గంగిరెడ్డి, పాపిరెడ్డి, వీరభద్ర, మహ మ్మద్, షరీఫ్, సుబాన్‌బాష పాల్గొన్నారు.

# జగనన్న ఇళ్ల నిర్మాణంలో అలసత్వం ఎందుకు?

## - మండల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ నారాయణరెడ్డి



**తంబళ్లపల్లె, అక్టోబరు 12, ప్రభాతవార్త:**

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న పక్కా ఇళ్ల నిర్మాణాలపై అధికారుల అలసత్వంపై మండల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ నారాయణరెడ్డి ఆగ్రహించారు. బుధవారం ఎంపీడీవో కార్యా లయంలో ఎంపీడీవో ఆనంద్‌కుమార్‌తో హౌసింగ్, ఈకేవైసీ, పక్కా ఇళ్ల నిర్మాణం లో ఆలస్యంపై సమీక్ష జరిపారు. ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డి ఎన్నడూ లేని విధంగా పెద్ద ఎత్తున పక్కా ఇళ్లు మంజూరు చేస్తే పర్యవేక్షణ లోపంతో పనులు గేవంతం కాలేదని హెచ్చరించారు. పలు గ్రామాల్లో లే అవుట్లలో నిర్మాణాలు ఆలస్యం అవుతున్నాయని దీనికి తోడు ఈకేవైసీపై ఆశించిన ఫలితాలు రాలేదన్నారు. హౌసింగ్‌పై ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, సచివాలయ సిబ్బంది దృష్టి సారించాల్సి ఉందని సూచించారు. సచివాలయ సిబ్బంది గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి చొరవ చూపలేదని తెలుస్తోందని ఇప్పటికైనా మండలంలోని 11 సచివాలయాల్లోసని సిబ్బంది గ్రామంలో పర్యటించి ప్రభుత్వ నవరత్నాల అభివృద్ధి, సంక్షేమ ఫలాలను అందించాల్సిన బాధ్యత మీదేనన్నారు. ఎంపీడీవో ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ అధికారులు ప్రభఉత్వ అభివృద్ధి పథకాలపై దృష్టి సారించి స్థానిక ప్రజా ప్రతినిధులు, వాలంటీర్ల సహకారంతో పరిష్కరించాలని సూచించారు.

# తపాల ఉద్యోగులకు దసరా బోనస్

**రాయచోటి.అక్టోబర్ 12 ప్రభాతవార్త**

దేశ వ్యాప్తంగా తపాలా శాఖ ఆద్వర్యంలో పని చేస్తున్న 2 లక్షల 70 వేల మంది గ్రామీణ తపాలా ఉద్యోగులకు దసరా బోనస్ మంజూరు చేస్తూ తపాలా శాఖ బుదవారం ఉత్తర్వులు మంజూరు చేసింది. ప్రతి ఒక్కరికి 13816 రూపా యలు వారి ఖాతాలలో జమ చేయడం జరుగుతుంది. దసరా బోనస్ కోసం ఎదురు చూసిన ఉద్యోగులకు ప్రస్తుతం మంజూరు చేయడంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# సేంద్రియ వ్యవసాయంలో ఓబుళమ్మకు జైవిన్ అవార్డు



**మైదుకూరు, అక్టోబర్ 12 ప్రభాతవార్త :**

మైదుకూరు మండలంలోని తిప్పిరెడ్డిపల్లె గ్రామంలో బండి ఓబు ళమ్మ అనే మహిళా రైతుకు సేంద్రియ వ్యవసాయంలో జైవిన్ అవార్డుకు ఎంపి కైంది. ఈ అవార్డు రావడం పట్ల వ్యవసాయాధికారి నాగేశ్వరరావు, అగ్రికల్చరల్ అడ్వైజరీ బోర్డు జిల్లా అధ్యక్షులు సంబటూరు ప్రసాద్ రెడ్డిలు అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు సేంద్రియ ఎరువులు వాడి ఇటువంటి అవార్డులు పొందాలని కోరారు. అనంతరం బండి ఓబుళమ్మను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ మాచునూరు చంద్ర, తిప్పిరెడ్డిపల్లె, విశ్వనాథపురం వనిపెంట సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొని సత్కరించారు. వ్యవసాయాధికారి నాగేశ్వరరావు, అగ్రిక ల్చరల్ అడ్వైజరీ బోర్డు జిల్లా అధ్యక్షులు సంబటూరు ప్రసాద్ రెడ్డి, సర్పంచులు ఎంపిటిసిలు ఇది రైతు ప్రభుత్వమని, ఇన్పు రెన్సు 2019 నుండి 2,54,547 మంది రైతులకు 737.27 కోట్లు పంపిణీ చేశామని, పంటనష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ ద్వారా 282.78 కోట్లు పంపిణీ చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి పి. ప్రసన్న, ఎడిఎ, క్రిష్ణమూర్తి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# చెకుముకి సైన్స్ సంబరాలను విజయవంతం చేయండి

**కడప ఏడురోడ్లు, అక్టోబరు 12, ప్రభాతవార్త:**

జన విజ్ఞాన వేదిక నిర్వహిస్తున్న చెకుముకి సైన్స్ సంబరాల కరపత్రాల ఆవిష్కరణ సందర్భంగా ఆర్‌జేడీ కృష్ణారెడ్డి మాట్లాడుతూ చెకుముకి సైన్స్ సంబరాలను ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కరస్పాం డెంట్‌లు మరియు ఉపాధ్యాయులు సహకరించాలని కోరారు. సర్వశిక్ష అభియాన్ సహకారంతో రాష్ట్ర వ్యాప్తంగా లక్షల మంది విద్యార్థులు పాల్గొంటున్నారన్నారు. విద్యార్థుల్లో సైన్స్ పట్ల అభిరుచి పెంపొందించే విధంగా రూపొందించిన చెకుముకి సంబరాలను సమగ్ర శిక్ష అభియాన్ కూడా చేయూతనిచ్చి ప్రోత్సహిస్తోందన్నారు. రాష్ట్ర అధ్యక్షులు రాజశేఖర్ రాహుల్ మాట్లాడుతూ 8, 9, 10 తరగతుల విద్యార్థులందరూ పాఠశాల స్థాయిలో పాల్గొంటారని వారిలో ప్రతి తరగతిలో మొదటి స్థానం పొందిన వారు పాఠశాల జట్టుగా ఏర్పడి మండల స్థాయి నుంచి పై స్థాయి సంబరాలలో పాల్గొంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు దేవదత్తం, వెంకట సుబ్బయ్య, సునాత, వెంకటరామరాజు, సరస్వతి, మమత, కన్వీనర్ పద్మావతి, కడప నగరం కామేశ్వరమ్మ, రాయల్ కరీముల్లా, మధుసూదన్, నరసింహారెడ్డి, కమలాపురం, కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా మలేరియా అధికారి బి. వేణుగోపాల్**



**గాలివీడు, అక్టోబర్ 12ప్రభాతవార్త:**

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా మలేరియా అధికారి బి. వేణు గోపాల్ పేర్కొన్నారు. డెంగ్యూ కేసు నమోదు కావ డంతో బుధవారం గాలివీడులో పర్యటించిన ఆయ న బుట్టిగారిపల్లెలో లార్వ సర్వే, పీవర్స్ సర్వే, వైద్య శిబిరం, పైరేత్రియం స్ప్రే యింగ్‌ను తనిఖీ చేసి సీజనల్ వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. వైద్య సిబ్బంది గ్రామాల్లో జ ్వరాలు వస్తే వెంటనే అన్ని నివారణ చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం గాలివీడు, నూలివీడు ఆరోగ్య కేంద్రాల్లో ల్యాబ్ ్స పరిశీలించారు. డ్రైడే ఫ్రైడే పాటించాలని, దోమతెరలు వాడుకోవాలన్నా రు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మహమ్మద్ రఫీక్, డాక్టర్ స్రవంతి రెడ్డి, మలేరియా సబ్ యూనిట్ అధికారి వై. ప్రసాద్ యాదవ్, సిహెచ్‌వో సుబ్బలక్ష్మీ, సూపర్‌వైజర్ మహేశ ్వర్‌రెడ్డి, పిహెచ్‌ఎన్ షమీమ్, తార, వైద్య సిబ్బంది ప్రసాద్, మురళీ, డి. రామచంద్ర, సుజాత, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.


# త్రాగునీటి బోరుకు మరమ్మత్తులు



**వీరబల్లి, అక్టోబర్ 12ప్రభాతవార్త:**

వీరబల్లి మండలం మట్లి గ్రా మం యల్లంపల్లిలో త్రాగునీటి బోరు దెబ్బతిన్నట్లు స్థానికులు సర్పంచ్ సోమారపు నాగార్జునాచారి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఆ గ్రామ సర్పంచ్ మరమ్మత్తులు చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి ప్రజలకు కావలసిన సమస్యలను పరిష్కరించడం జరుగుతుందనా ్నరు. బోరు దెబ్బతిని ప్రజలు త్రాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నట్లు తమ దృష్టికి తేవడం జరిగిందన్నారు. దీంతో ప్రజలు ఇబ్బందులు గుర్తించి సమస్యను వెంటనే పరిష్కరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు భూషణ్ నాయుడు, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానోపాధ్యాయుడికి సన్మానం



ఉత్తమ ప్రధానోపాధ్యాయున్ని సన్మానిస్తున్న దృశ్యం

**గాలివీడు, అక్టోబర్ 12ప్రభాతవార్త:**

మండలంలోని నూలివీడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానో పాధ్యాయులుగా పనిచేస్తున్న సుధా కర్ జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యా యులుగా అవార్డు పొందడంతో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ స్తులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మా ట్లాడుతూ సుధాకర్ ఉన్నత వ్యక్తిత్వం కలవారని, ఎంతో నిబద్ధతతో, అంకిత భావంతో విధులు నిర్వర్తించి అనతికాలంలో ఉత్తమ ప్రధానోపాధ్యాయులుగా అందరి మనస్సులలో సుస్థిర స్థానాన్ని ఏర్పరు చుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయ్‌భాస్కర్ రెడ్డి, రమణ ఉపాధ్యాయులు, నాన్ టీచింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గోల్డన్‌వ్యాలీ కళాశాలలో రక్తదాస్ అమృత్ మహోత్సవ్

**కురబలకోట, అక్టోబర్ 12 ప్రభాతవార్త :**



మండలంలోని జీవిఐసి కళాశాల నందు బుధవారం రక్తదాన అమృత్ మహోత్సవం కార్యక్రమం జరిగింది. విలువైన ప్రాణాలను కాపాడేందుకు రక్త దానం చేయాలన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ సహక రించాలని తెలిపారు. గోల్డన్‌వ్యాలీ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు ఈ రక్తదాన శిబిరంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని తెలిపారు. ఈరక్తదాన శిబిరంలో బ్లడ్‌బ్యాంకు సభ్యులు బాలచందర్, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొని రక్తదానం నిర్వహించారు.

## కురబలకోటలో కుండపోత వర్షం

**కురబలకోట, అక్టోబర్ 12 ప్రభాతవార్త :**



కురబలకోటలోని అంగళ్ళులో బుధవారం ఓ మోస్తాదు వర్షం కురిసింది. దీంతో అంగళ్ళు లోని రోడ్లంతా జలమయం కావడంతో నీటి కాలువులు పొంగి పోర్లాయి. ఎటు చూసినా వర్షం జోరుగా పడడంతో ట్రాఫిక్ అంతరాయం కలిగింది. అకాల వర్షం పడడంతో అంగల్లులోని దుకాణాలు సైతం మూత వేశారు. ఈ వర్షం దాదాపు సాయంత్రం 4గంటలనుంచి 6గంటల వరకు ఎడ తెరపు లేకుండా కురిసింది. సుమారు రెండు పదనులు వర్షంపడినట్లు స్థానికులు తెలిపారు. రోడ్లన్న జలమయం కావడంతో వాహనాలు రాకపోకలు కొద్దిసేపు ఆగిపోయాయి.

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం

**పీలేరు, అక్టోబర్ 12 ప్రభాతవార్త :**



గతనెల 20న ఆటోడ్రైవర్ పీలేరు మండలంలోని గూడరేవుపల్లె వాగులో ఆటో బోల్తాపడిన ఘటనలో చెరువులో పడిపోయాడు. విషయం తెలియకపోవ డంతో ఆటోడ్రైవర్‌ను పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. బుధవారం వాగులో మృతదేహం తేలియాడుతుండడంతో చుట్టుపక్కల వారు గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో పోలీసులు రంగప్రవేశం చేసి మృత దేహాన్ని ఆటోడ్రైవర్‌గా గుర్తించారు. శవ పరీక్ష నిమిత్తం మృతదేహాన్ని పీలేరు ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## దీర్ఘకాలిక వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### అన్నమయ్య జిల్లా ప్రోగ్రామ్ అధికారి శేషగిరిబాబు

**కలికిరి, అక్టోబర్ 12 ప్రభాతవార్త:**



అసంక్రిమిత వ్యాధులపట్ల విద్యా ర్థులు అప్రమత్తంగా ఉండాలని అన్న మయ్య ఎన్‌సిడిడిసిఎస్ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ శేషగిరిబాబు అన్నారు. బుధవారం కలికిరి ప్రభుత్వ పాల్‌టెక్నికల్ కళాశాలలో ప్రిన్సిపాల్ శివరామక్రిష్ణ అధ్యక్షతన ఈ వ్యాదులపట్ల అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రోగ్రామ్ అధికారి శేషగిరిబాబు మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్యసంస్థ నివేధికలు ప్రకారం ప్రతి ఐదుమందిలో ఒకరు అసంక్రిమిత వ్యాధితో బాదపడుతున్న నివేదికలు రావడం జరిగిందన్నారు. షుగర్, బీపి, థైరాయిడ్, పక్షవాతం, గుండెకు సంబంధించిన జబ్బులు ఒకరితో మరొకరికి సోకవు అన్నారు. ఈ వ్యాధుల లక్షణలు వాటి నివారణ మార్గాల నుంచి విద్యార్థు లకు విపలంగా వివరించారు. కార్యక్రమంలో హెల్త్ ఎద్యుకేటర్ మహమ్మద్‌రఫి, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## ముస్లిం మైనార్టీలకు పెద్దపీట వేసిన సీఎం జగన్

**ప్రొద్దుటూరు అక్టోబర్ 12, ప్రభాతవార్త**



రాష్ట్రంలోని ముస్లిం మైనారిటీలకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పెద్ద పీట వేశారని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక 12వ వార్డు లో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వార్డులో ని ప్రజలు వైసీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన వార్డు ప్రజలతో మాట్లాడుతూ ప్రజలకు ఏమైనా సమస్యలు ఉన్నాయా అని తెలుసుకుంటూ జగనన్న ప్రవేశపెట్టిన పథకాల లబ్ది తీరు తెన్ను అడిగి తెలుసు కున్నారు. అంగన్ కేంద్రాలను సందర్శించి పిల్లలకు గర్భవతులకు పాలు గుడ్లు పౌష్టికాహారాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే సచివాలయాలు హెల్త్ సెంటర్లను సందర్శించారు. ప్రజలు ఎటువంటి సమస్యలున్న వాలంటీర్ల ద్వారా సచివాలయ సిబ్బంది ద్వారా తమకు తెలియజేస్తే వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరిస్తామని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు మా ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని చేతల్లో చేసి చూపిస్తా మని నవరత్నాల్లో చెప్పిన ప్రతి ఒక్కటి 90 శాతం అమలు చేసిన ఘనత ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి కే దక్కుతుందని తెలిపారు. ఇలాంటి ముఖ్యమంత్రి ని తిరిగి ఆశీర్వదించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు, మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి , వైసిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి ,వైసీపీ సీనియర్ నాయకులు కాకర్ల నాగ శేషారెడ్డి, టౌన్ బ్యాంకు అధ్యక్షులు వెల్లాల కుమార్ రెడ్డి, ఉపాధ్యక్షులు అక్రమ్ మహమ్మద్ గౌస్, బిసి కార్పొరేషన్ డైరెక్టర్ లు రసపుత్ర రజనీ, ఉప్పర మురళి నాగలక్ష్మి నరసింహ రావు వెంకటరమణ వైసీపీ కౌన్సిలర్లు భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి, ఇర్ఫాన్ భాష, షేక్ కమల్ భాష, సత్యం, అనిల్ కుమార్, యువ నాయకులు ద్వార్శల గురునాథరెడ్డి, ఆచారి కాలనీ శివారెడ్డి, సచివాలయ సిబ్బంది వార్డ్ వాలంటీర్లు వైసిపి నాయకులు, కార్యకర్తలు వార్డు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## ర్యాగింగ్‌కు పాల్పడితే జైలుశిక్షే

### సిఐ శివాంజనేయులు

**కురబలకోట, ఆక్టోబర్ 12 ప్రభాతవార్త**



కళాశాలలో విద్యార్థులు ర్యాగింగ్‌కు పాల్పడితే జైలు శిక్ష తప్పదని మదనపల్లె రూరల్ సిఐ శివాంజనేయులు హెచ్చ రించారు. బుదవారం మిట్స్ కళాశాలలో ర్యాగింగ్ వ్యతిరేకతపై అవగాహన సదస్సు విద్యార్థులకు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ ర్యాగింగ్ వల్ల విద్యార్థుల భవిష్యత్తు నాశనం అవుతోందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల ఆశయాలు, కన్నకలలు కళలుగానే మిగిలిపోతా యన్నారు. కళాశాల ఆవరణంలో జూనియర్‌తో సీనియర్ విద్యార్థులు స్నేహ భావంతో మెలగాలన్నారు. ర్యాగింగ్ వల్ల దుష్పరిణామాల గురించి వివరించారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్, అసోసియేట్ డీన్ తులసీరామ్‌నాయుడు, అధ్యాపకులు డాక్టర్ చంద్రమోహన్, సుబ్బారావు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సమస్యలు తెలుసుకునేందుకే మీ వద్దకు వచ్చా

### గడప గడపకు కార్యక్రమంలో ఎమ్మెల్యే నవాజ్‌బాషా

**మదనపల్లె, అక్టోబర్ 12 ప్రభాతవార్త :**




ప్రజాసమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారం కోసమే తాను మీ వద్దకు వస్తు న్నానని ఎమ్మెల్యే నవాజ్‌బాషా తెలిపారు. బుధవారం గడప గడపకు ఎమ్మెల్యే కార్య క్రమంలో భాగంగా పట్టణంలోని 12 వార్డులోని వడ్డిపల్లె సచివాలయం పరిధిలో పర్యటించారు. ప్రతి ఇంటికి వెళ్ళి ప్రజాసమస్యలు తెలుసుకొన్నారు. కాలనీల్లో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమా లను గుర్తించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 12 వార్డులోని ప్రతిసమస్యను పరిష్కారం చేసేలా ప్రాధాన్యత ఇస్తానన్నారు. ప్రజలు తెలిపిన ప్రతి సమస్యను పరిష్కారం చేసి అభివృద్ధి బాటలో నడిపిస్తానన్నారు. ముఖ్య మంత్రి వైఎస్.జగన్ మోహన్ రెడ్డి మూడేళ్ళ పాలనలో ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందాయన్నారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి, వైస్ ఛైర్మెన్‌లు జింకా వెంకటా చలపతి, నూర్‌అజాం, వైసిపి నాయకులు ఎస్.ఎ.కరీముల్లా, పర్జానా రఫి, సలీం, సుధాకర్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## వేర్వేరు ప్రమాదాల్లో ముగ్గురికి గాయాలు

**మదనపల్లెక్రైం, అక్టోబర్ 12 ప్రభాతవార్త :**

రెండు వేర్వేరు ప్రమాదాల్లో ముగ్గురు గాయపడి జిల్లా ఆసుపత్రిలో చికిత్సలు పొందుతున్నారు. పోలీసుల కథనం మేరకు పిటిఎం మండలం పులగంటివారిపల్లెకు చెందిన దిలీప్(14)పాఠశాలకు వెలుతుండగా అదే గ్రామానికి చెందిన హేమంత్)28) ద్విచక్రవాహనంపై వేగంగా వచ్చి డీకొన్నాడు. అదే విధంగా కురబలకోట మండలం అంగళ్ళుకు చెందిన వల్లీసాబ్(70) ద్విచక్ర వాహనానికి పెట్రల్ పోయించుకునేందుకు వెలుతుండగా వేగంగా వస్తున్న ఆటో ఢీ కొంది. ఈ ప్రమాదంలో వల్లీసాబ్ గాయపడ్డాడు. వీరు జిల్లా ఆసుపత్రిలో చికిత్సలు పొందుతున్నారు. వారి వారి పరిధిలోని పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఇద్దరు ద్విచక్ర వాహన దొంగలు అరెస్ట్

**కడప క్రైం, అక్టోబరు 12, ప్రభాతవార్త:**



రిమ్స్ పరిధిలోని తిలక్‌నగర్‌లో ద్విచక్ర వాహనాల దొంగతనానికి పాల్ప డిన నాగలారపు రవి, వల్లెపు రామాంజ నేయులు అనే ఇద్దరు దొంగలను అరెస్టు చేసినట్లు కడప డీఎస్పీ వెంకట శివారెడ్డి తెలిపారు. ఈనెల 10వ తేదీన తిలక్‌నగర్ లోని ఎస్సీ కాలనీ శ్రీనివాసులు అనే వ్యక్తి తన ఇంటి వద్ద ఉంచిన ద్విచక్ర వాహనం చోరీకి గురైనట్లు రిమ్స్ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. అతని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి రాబడిన సమాచారం మేరకు పాత బైపాస్ రోడ్డులో వీరిరువురిని అరెస్టు చేసినట్లు డీఎస్పీ తెలిపారు. వారి వద్ద నుంచి ఏపీ04ఎస్ఈ7123 అనే నెంబరు గల వాహనాన్ని స్వాదీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు డీఎస్పీ వివరించారు.

## దేవలంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ

**లక్కిరెడ్డిపల్లె, అక్టోబరు 12, ప్రభాతవార్త:**



దేవలంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రా న్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.ఎన్.కొండయ్య బుధవారం ఆకస్మికం గా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలిం చారు. నేషనల్ ప్రోగ్రాంపై వైద్య సిబ్బం ది తో సమావేశాన్ని నిర్వహించారు. అన్ని గ్రామాల్లో అన్ని వైద్య కార్యక్రమాలు ప్రజలకు అందుతున్నాయా లేదా అని అక్కడ ఉన్న ప్రజలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో మలేరియా, డెంగీ, సీజనల్ వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని గ్రామాల్లో ఎప్పటికప్పుడు పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో కాన్పుల సంఖ్య పెంచాలని గర్భిణీలకు ప్రత్యేక వైద్యం నిర్వహిం చాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా.జమాల్, మలే రియా అధికారి వేణుగోపాల్, ప్రోగ్రాం అధికారి రియాజ్ బేగ్, మలేరియా సబ్ యూనిట్ అధికారి ప్రసాద్ యాదవ్, రఫీబుల్లా, వైద్యశాఖ అధికారి దేవదానం, బలరామరాజు, సీహెచ్ ఓంనారాయణ, రామకృష్ణ, వెంకటేశ్వరరెడ్డి, సురేందర్ రెడ్డి, మనీ, సూపర్‌వైజర్లు ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్ఎంలు, టీబీ సూపర్‌వైజర్లు ఆశా వర్కర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతి


**కడప క్రైం, అక్టోబరు 12, ప్రభాతవార్త:**



కడప నగరం చలమారెడ్డిపల్లె సమీపంలో బుధ వారం గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు రిమ్స్ సీఐ సదాశివయ్య తెలిపారు. మృతుడు 55 సంవత్సరాల వయసు కలిగి ఉండి సిమెంటు రంగు కలిగిన టీషర్ట్, నలుగు ప్యాం టు ధరించి ఉన్నాడని తెలిపారు. ఇతనికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియ రాలేదు. స్థానిక మహిళ గంగమ్మ ఇచ్చిన పిర్యాదు మేరకు శవాన్ని రిమ్స్‌కు తరలించి పోస్టుమార్టం నిర్వహించినట్లు సీఐ తెలిపారు. మృతుని బంధువులు ఉంటే తమను సంప్రదించాలన్నారు.

## ముగిసిన రెండో విడత యాడ్‌సెట్ ప్రవేశాలు

**కడప వైవీయూ అక్టోబర్ 12, ప్రభాతవార్త**



కడప నగరంలోని డాక్టర్ వైయస్సార్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ విశ్వ విద్యా లయంలో బుధవారం నిర్వహించిన రెండో విడత కౌన్సెలింగ్ ప్రక్రియ ముగి సింది. యాడ్ సెట్ 2022-23 కన్వీనర్ ఆర్కి టెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ రిజిస్టర్ ఈ.సీ సురేంద్ర నాథ్ రెడ్డి, యాడ్ సెట్ కమిటీ ఛైర్మన్, యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ మునగాల సూర్య కళావతి మార్గ దర్శనం లో జరిగిన ఈ కౌన్సెలింగ్ కు స్పందన వచ్చింది. బీఎఫ్ఏ లో పెయింటింగ్, ఫొటోగ్రఫీ, ఇంటీరి యర్ డిజైన్, యానిమేషన్, అప్లైడ్ ఆర్ట్, శిల్పం కోర్సుల్లో ప్రవేశాలు కల్పించారు. అనంతరం ప్రవేశాలు పొందిన విద్యార్థు లకు ప్రవేశపత్రాలను అధికారులు అందజేశారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి : ఎస్పి

**కడప క్రైం, అక్టోబరు 12, ప్రభాతవార్త:**



సైబర్ నేరాల బారిన పడుండా అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ సూచించారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన అత్యవసర హెల్ప్‌లైన్ నెంబర్ల పోస్టర్లను జిల్లా ఎస్పీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఇటీవల కాలంలో లోన్ యాప్ బాధితులతో పాటు ఇతర సైబర్ క్రైం నేరాల బాధితులు ఎక్కువ అవుతున్నారని, అలాంటి వారి కోసం లోన్ యాప్‌ల పైన అవగాహన కల్పించడంతో పాటు ఇలాంటి కేసులను చేధించేందుకు సైబర్ క్రైం విభాగంతో పాటు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. లోను యాప్ బాధితులను వేధింపులకు గురి చేస్తుంటే పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయా లన్నారు. లేదా 1930, డయల్ 100 ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చన్నారు. లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టం (ఎల్‌హెచ్ఎంఎస్) యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇంటికి తాళాలు వేసి వేరే ఊరికి వెళ్లే వారు పోలీసు శాఖ ఉచితంగా అందిస్తున్న ఎల్‌హెచ్ఎంఎస్‌ను వినియోగించుకోవాలన్నారు. ఈ సేవలకు 8186881100కు ఫోన్ చేసి సేవలు పొందవచ్చని ఎస్పీ సూచించారు. స్పందన హెల్ప్ లైన్ నెంబరు 1902, స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో టోల్ ఫ్రీ నెంబరు 14500కు ఫోన్ చేసి అక్రమ మద్యం, నాటుసారా, ఇసుక అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించిన సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. మానసిక ఒత్తిడితో, ఇతరత్రా కారణా లతో ఆత్మహత్య యత్నాలకు పాల్పడే వారి సమాచారాన్ని టెలీ మానస్ హెల్ప్ లైన్ నెంబరు 14416కు సకాలంలో ఇస్తే వారికి మానసిక నిపుణులతో కౌన్సె లింగ్ ఇప్పించి వారిని తిరిగి సాధారణ జీవితం గడిపేలా చేయవచ్చని జిల్లా ఎస్పీ సూచించారు. సైబర్ నేరాలకు సంబంధించి బాధితులు వవెంటనే 1930కు సమాచారం ఇవ్వాలని, అవినీతికి సంబంధంచి అవినీతి నిరోధక శాఖ వారి టోల్‌ఫ్రీ నెంబరు 1400కు కాల్ చేయాలని, మహిళల వేధింపులపై 181 టోల్‌ఫ్రీ నెంబరుకు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో అద నపు ఎస్పీ (అడ్మిన్) తుషార్ డూడి, ఫ్యాక్షన్ జోన్ డీఎస్పీ చెంచుబాబు, ఏఆర్ డీఎస్పీ రమణయ్య, ఆర్ఐ జార్జి పాల్గొన్నారు.

## ట్రూప్ అప్ ఛార్జీలతో పెను భారం

**కడప ఏడురోడ్లు, అక్టోబరు 12, ప్రభాతవార్త:**



నగరంలో ఈ మధ్య కాలం ప్రజల్లో ఒకటే చర్చ జరుగుతోంది. అధిక ఛార్జీలతో విద్యుత్తు బిల్లులు వస్తున్నాయి. గతంలో కూడా కరోనా కాలంలో కూడా అధిక ఛార్జీలతో విద్యుత్తు బిల్లులు వచ్చాయి. అయితే ప్రజలు, ప్రజా సంఘాలు, విపక్షాలు వ్యతిరేకించడంతో అదనంగా వసూలు చేసిన డబ్బులు తిరిగి మరుసటి నెల ఛార్జీల్లో తగ్గించి బిల్లులు తీసు కున్నారు. ట్రూప్ అప్ ఛార్జీలని 2014 నుంచి 2019 వరకు, 2020 నుంచి 2021 వరకు, 2020 నుంచి 2023 వరకు వినియోగదారులపై మోపి అధిక విద్యుత్తు ఛార్జీలు ప్రభుత్వం వసూలు చేస్తోందని తెలుస్తోంఇ. అసలు ట్రూప్ అప్ ఛార్జిలంటే ఏమిటి గతంలో పంపిణీ చేసిన విద్యుత్తుకు అధిక ఖర్చులయ్యాయని ఈ భారాన్ని వినియోగదారులపై మోపడాన్ని ట్రూప్ అని అంటారు. విద్యుత్తు శాఖకు లాభాలు వచ్చినప్పుడు వినియోగదారులతో ప్రభుత్వం ఏనాడు పంచుకోలేదని, ఆ శాఖకు వచ్చిన అధిక ఖర్చులను అన్యాయంగా ప్రభుత్వం విని యోగదారులపై భారం మోపుతోందని మండిపడుతున్నారు. ప్రస్తుతం వస్తున్న విద్యుత్తు బిల్లుల్లో యూనిట్‌కు రూ.2 అదనంగా వసూలు చేస్తున్నారని ఈ లెక్కలు తెలుపు తున్నాయి. ఇక కడప నగరం విషయానికొస్తే నగరంలో 1.15 లక్షల మీటర్లు ఉన్నాయి. వీటి ద్వారా 36 నెలలకు గాను దాదాపు రూ.200 కోట్లు ట్రూప్ అప్ అంటూ అధిక విద్యుత్తు ఛార్జీల ద్వారా వసూలుకు రాష్ట్ర ప్రభుత్వం పాల్పడు తోంది. నగరంలో తమ పేర్లు తెలిపేందుకు, ఫొటోలకు ఇష్టపడని కొందరు ఈ విషయమై మీటర్ రీడింగ్ బాయ్‌ను అడిగితే తమకు తెలియదని అధికారులను అడగండని సమాధానం. అధికారులను అడిగితే ప్రభు త్వాన్ని అడగండి తాము నిమిత్త మాత్రులమని సమాధానాలు ఇస్తున్నారు. దీంతో ప్రజలు ప్రజా సంఘాలు, ప్రతిపక్ష పార్టీల మద్దతు కోరుతూ పోరాటాలకు సంసిద్ధమవుతున్నట్లు సమాచారం.

## ప్రవక్త కీర్తనలు మనసుకు ప్రశాంతత కలిగిస్తాయి : ఉర్దూ కవి

**కడప ఏడురోడ్లు, అక్టోబరు 12, ప్రభాతవార్త:**



ప్రవక్త కీర్తనలు (నాతియా కలాం) ఆలపించినా, విన్నా మనసుకు ప్రశాంతత ఏర్పడుతుందని ప్రముఖ ఉర్దూ కవి అప్సర్ కడప వి అన్నారు. ప్రవక్త జయం తోత్స వాలలో భాగంగా జరిగిన ఆధ్యా త్మిక కార్యక్రమంలో పాల్గొని ప్రవక్త కీర్తనలను ఆలపించారు. అనంతరం నాతియా కలాం వినిపించడం నాకు దైవం ప్రసాదించిన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. కార్యక్రమంలో మతగురువులు సయ్యద్ హుసేన్ పీర్, షహ మీరియా, ముఫ్తి జబ్బార్ ప్రవక్త జీవిత శైలిని వివరించారు.

## ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం

### మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఆయిల్‌మిల్ ఖాజా

**ప్రొద్దుటూరు అక్టోబర్ 12, ప్రభాతవార్త**



ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలోని 12వ వార్డులో ప్రజా సమస్య లను తెలుసుకొని వాటిని పరిష్కారమే తన లక్ష్యమని మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఆయిల్ మిల్ ఖాజ పేర్కొన్నారు. బుధ వారం వైయస్సార్‌సిపి పార్టీ నాయకులు కార్యకర్తలతో కలసి వార్డులో 3వ రోజు మార్నింగ్ వాక్ చేపట్టారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి తిరిగి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అర్హత కలిగివున్న ప్రతి ఒక్కరూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వాలంటీర్ల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో 19వ వార్డు కౌన్సిలర్ మునీర్, కాంట్రాక్టర్ ఉస్మాన్, ఇద్రీస్, దర్గా కాజా, అబ్దుల్‌రసూల్ , ఫరీద్, రోహిత్, కిషోర్, ఖదీర్, అల్తాఫ్, ప్రవీణ్ పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి లాంగ్‌జంప్, హాప్ట్ స్టెప్ అండ్ జంప్ పోటీలు విజయవంతం

**మైదుకూరు అక్టోబర్ 12, ప్రభాతవార్త**



బాషా అథ్లెటిక్స్ పౌండేషన్ ఆధ్వ ర్యంలో అక్టోబర్ నెల 12వ తేదీ బుధ వారం మధ్యాహ్నం 2 గం.కు మేథడిఫెన్స్ అకాడమీ ఆట స్థలము మైదుకూరులో 14సం. లోపు, 16 సం.లోపు, 18సం.లోపు, 20 సం.లోపు బాలురకు,బాలికలకు జిల్లాస్థాయి లాంగ్ జంప్ హాఫ్ స్టెప్ అండ్ జంప్ పందెములు నిర్వహించబడ్డాయి. ఈ పోటీలలో జిల్లా నలుమూలల నుండి 70 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. పోటీలను మేధ డిఫెన్స్ అకాడమి ఛైర్మన్ సి. నరసింహులు ప్రారంభించి విజేతలకు ప్రశంసా పత్రాలను అందజేశారు.

బాలుర విభాగంలో లాంగ్ జంప్ విజేతలు:-

14 సం.లోపు బాలుర విభాగం:- చంద్రమౌళి, సాయి ప్రతాప్ 16 సం.లోపు బాలురు:- గోపాల్, అబ్దుల్ రెహమాన్, అబ్దుల్ అనీస్, 18 సం.లోపు బాలురు:- శివ శంకర్ రెడ్డి, నవీన్, కాశీ విశ్వనాథ్ రెడ్డి, 20 సం.లోపు బాలురు :- రంజిత్ నాయక్, మనోజ్ కుమార్, ఖదీర్, హాఫ్ స్టెప్ అండ్ జంప్ 20 సం.లోపు బాలుర - కరుణామూర్తి రంజిత్ నాయక్, హాఫ్ స్టెప్ అండ్ జంప్ 18 సం.లోపు బాలుర - బి నవీన్, శివశంకర్ రెడ్డి

బాలికల విభాగంలో 18 సం.లోపు బాలికల విభాగం - జ్ఞానేశ్వరి, కావ్య శ్రీ, ఐశ్వర్య తేజ. హాఫ్ స్టెప్ అండ్ జంప్ జంప్ బాలిక విభాగం - 18 సం. లోపు బాలికల విభాగం - జ్ఞానేశ్వరి, పోటీల నిర్వహణలో అథ్లెటిక్ శిక్షకులు - అనిల్, సురేంద్ర, వ్యాయామ సంచాలకులుబీ - సుభాన్, శేఖర్, ప్రసాద్ నాయక్, టెక్నికల్ అధికారులు - సురేష్, విజయ్ వెంకటయ్యలు సహకరించారని వారం దరికీ నిర్వాహకులు మహబూబ్ బాషా ధన్యవాదాలు తెలిపారు.

## వెంకట రమణ కుటుంబానికి రూ.21వేలు చేయూత

**లక్కిరెడ్డిపల్లె, అక్టోబరు 12, ప్రభాతవార్త:**

లక్కిరెడ్డిపల్లెకు చెందిన గాలివీటి వెంకట రమణ కొన్ని రోజులుగా ఆటో నడుపు కుంటూ జీవనం సాగించేవాడు. రెండు కళ్లు కనిపించలేదని దీంతో హైదరాబాదులోని సిమ్స్ ఆసుపత్రిలో వెంకటరమణ చికిత్స చేయించుకున్నాడు. ఈయన చికిత్స కోసం కుటుంబ సభ్యులకు మానవతా సంస్థ మరియు దాతలు ముందుకు వచ్చి బుధవారం రూ.21వేలు ఆర్థిక సాయాన్ని అందజేశారు. వెంకటరమణ ఆటో నడుపుకుంటూ కుటుంబాన్ని పోషించుకునేవాడు. ఒక్క సారిగా ఈ పరిస్థితి ఏర్పడడంతో నలుగురు దాతలు సహాయం చేయగా అందులో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ కలిసి రూ.21వేలు చేయూత అందించారు. వెంకటరమణ ఆపరేషన్ విజయవంతం కావాలని తన కుటుంబ సభ్యులకు అందజేశారు. మానవతా సంస్థ జిల్లా అధ్యక్షుడు ప్రసాద్ యాదవ్, ఛైర్మన్ బాల సుబ్రమణ్యం, మండల అధ్యక్షుడు రామాంజనేయులు, వైస్‌ఛైర్మన్ శివశంకర్‌రెడ్డి, దాతలు కృష్ణయ్య, సోమశేఖర్‌రెడ్డి, నాగభూషణంలు కూడా చేయూతనిచ్చారు. ఈ కార్యక్రమంలో మానవతా సభ్యులు రమణ, ఎర్రయ్య, వెంకట సుబ్బయ్య, బాలాజీరెడ్డి, శివయ్య తదితరులు పాల్గొన్నారు.సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) తుషార్ దూడి, ఫ్యాక్షన్ జోన్ డీఎస్పీ చెంచుబాబు, ఏఆర్‌డీఎస్పీ రమణయ్య, ఆర్ఐ జార్జి పాల్గొన్నారు.

## బాంబ్ డిస్పోజల్ టీం సిబ్బంది సేవలు భేష్..!

**కడప క్రైం, అక్టోబరు 12, ప్రభాతవార్త:**



బాంబ్ డిస్పోజల్ టీం సిబ్బంది సేవలు అభినందనీయ మని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ పేర్కొన్నారు. బుధ వారం జిల్లా పోలీసు కార్యా లయంలో ఇటీ వల విధుల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరి చిన బీడీ టీం సిబ్బంది ఎస్.ఎ.జలీల్ (ఏఆర్ ఎస్సై), ఎన్.నరసింహా రెడ్డి(హెచ్‌సీ890), బి.పీరయ్య (డబ్ల్యూపీసీ 3371)లకు నగదు రివార్డులు, ప్రశంసా పత్రాలను జిల్లా ఎస్పీ అందజేసి అభినం దించారు. మున్ముందు ఇదే స్ఫూర్తితో విధులు నిర్వర్తించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఏఆర్‌డీఎస్పీ రమణయ్య, ఆర్ఐ జార్జి పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్‌కు ఆర్థిక సాయం

**కడప ఏడురోడ్లు, అక్టోబరు 12, ప్రభాతవార్త:**



నగరంలోని టుటౌన్ పరిధిలో గత కొన్ని సంవత్సరాలుగా అనా రోగ్యంతో బాధపడుతున్న ఆటో డ్రైవర్ మహబూబ్ బాషాకు ఆటో యూనియన్ నాయకులు జాకీర్ వారి మిత్ర బృందం ఆధ్వర్యంలో ఆర్థిక సహాయాన్ని అందించారు. కడప నగర ప్రముఖులు సంఘ సేవకులు సలీం చేతుల మీదుగా ఆర్థిక సహాయం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ సమాజంలో ఒకరికొకరు సహాయ సహకారాలు అందించుకోవాలన్నారు. ఇలాంటి కార్యక్రమం నిర్వహించిన ఆటో ఇమ్యాన్ జాకీర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలి పారు. ఆపదలో ఉన్న వారికి సహాయం అందించి అందుకోవాలన్నారు. మరి కొందరు దాతలు ముందుకొచ్చి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేకే జనం కోసం యూత్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు లయన్ పఠాన్ ఖాదర్ బాషా, గౌస్, రఫీక్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## వరకట్న వేధింపులపై కేసు నమోదు


**మదనపల్లెక్రైం, అక్టోబర్ 12 ప్రభాతవార్త :**



వరకట్న వేధింపులపై కేసు నమోదు చేసినట్లు వన్‌టౌన్ ఎస్ఐ హరిహం ప్రసాద్ తెలిపారు. పోలీసుల కథనం మేరకు గాంధీపురానికి చెందిన మస్తానమ్మ (32) ఆమె భర్త నరసింహులు, అతని తల్లి సీతమ్మలు అదనపు కట్నం కోసం మస్తానమ్మను వేధిస్తున్నట్లు బాధితురాలు బుధవారం పిర్యాదు చేసిందన్నారు. ఈ ఫిర్యాదు మేరకు భర్త అతని తల్లిపై వరకట్న వేధింపుల కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## పద్మశాలీ సాధికార సమితి రాష్ట్ర సభ్యునిగా మాసా కోదండరామ్

**కడప వైద్య విభాగం, అక్టోబరు 12, ప్రభాతవార్త:**



తెదేపా రాష్ట్ర బీసీ సాధికార సమితి, పద్మశాలి సాధికార సమితి రాష్ట్ర సభ్యునిగా మాసా కోదండరామ్‌ను నియమించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన తనను గుర్తించి ఈ పదవి అప్పగించినందుకు మాజీ సీఎం చంద్రబాబు నాయుడుకు, తెదేపా రాష్ట్ర అధ్యక్షులు కింజరావు అచ్చెన్నాయుడు, తెదేపా రాష్ట్ర బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు, మాజీ మంత్రి కొల్లు రవీంద్ర, తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పంచు మర్తి అనూరాధ, పద్మశాలీ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ మడిమి దేవేం ద్రనాథ్, తెదేపా రాష్ట్ర చేనేత విభాగం అధ్యక్షులు నాగేశ్వరరావుకు కృతజ్ఞతలు తెలిపారు. తనకు పదవి రావడానికి సహకరించిన తెదేపా పొలిట్ బ్యూరో సభ్యు లు, కడప పార్లమెంటు తెదేపా అభ్యర్థి రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి, కడప పార్ల మెంటు అధ్యక్షులు మల్లెల లింగారెడ్డికి, కడప అసెంబ్లీ ఇన్‌ఛార్జి అమీర్ బాబు కు ధన్యవాదాలు తెలిపారు. తనకు ఇచ్చిన పదవికి న్యాయం చేస్తానని తెలిపారు.

## ఎల్ఐసి పాలసీలపై బోనస్ పెంచాలి

– మెగా ధర్నాలో చవ్వా వెంకటరామిరెడ్డి

బద్వేలు అర్బన్, అక్టోబరు 12 ప్రభాతవార్త :



లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్ల ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాయింట్ యాక్షన్ కమిటీ ప్రొద్దుటూరు డివిజన్ బద్వేలు బ్రాంచ్ వద్ద ఎల్ఐసి ఏజెంట్ల సమస్యల పరిష్కారం కొరకు బుధవారం బద్వేలు పట్టణంలోని లియాపి 1964 జేఏసి జోనల్ ఈసి మెంబర్ చవ్వా వెంకటరామిరెడ్డి, కడప డివిజనల్ లియాపి ఈసి మెంబర్ పాగాల సుబ్బరాయుడు, ఏజెంట్లు చెన్నయ్య, తిరుపతిరెడ్డి, రమణారెడ్డి, శివరామ చౌదరి, సుబ్బారావు, బాల కేశవ, వెంకటరెడ్డితో పాటు పలువురు ఏజెంట్ల ఆధ్వర్యంలో మెగా ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎల్ఐసి ఏజెంట్స్ యూనియన్ జోనల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ చవ్వా వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ ఎల్ఐసి ఏజెంట్ల సమస్యలను పరిష్కరించాలని, పాలసీదారుల కోసం ఎల్ఐసీ పాలసీలపై బోనస్ పెంచాలని, పాలసీ లోన్ వడ్డీ రేట్లు తగ్గించి పాలసీదారులకు సమర్థవంతమైన సేవలందించాలన్నారు. పాలసీలపై జిఎస్టీని తొలగించాలని, ఐదేళ్ల పైబడి ల్యాప్స్ అయిన పాలసీలను సరళంగా పునరుద్ధరించాలని, ఏజెంట్ల పిల్లలకు విద్యా రుణం ఏర్పాటు చేయాలని, ఏజెంట్లకు అడ్వాన్స్ పై వడ్డీ రేటు తగ్గించి సిఎల్ఐఏ ప్రయోజనాలు పెంచాలని, ప్రతి ఏజెంటుకు గ్రూప్ మెడిక్లెయిమ్ పెంచాలని, గ్రూప్ ఇన్సూరెన్స్ పెంచి టర్మ్ ఇన్సూరెన్స్ పెంచాలని, కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం పెంచాలంటూ లియాపి 1964 జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు బద్వేలు ఎల్ఐసి శాటిలైట్ ఆఫీసు వద్ద మెగా ధర్నా చేపట్టడం జరిగిందన్నారు. ఎల్ఐసీ ఏజెంట్ల నిరసనకు డెవలప్‌మెంట్ ఆఫీసర్లు తదితరులు పాల్గొని మద్దతు తెలియజేశారు.

## ప్రారంభమైన ట్రిపుల్ఐటీ అడ్మిషన్ల ప్రక్రియ

వేంపల్లె, అక్టోబరు 12, ప్రభాతవార్త :



ఆర్.కె.వ్యాలీ ట్రిపుల్ఐటీలో అడ్మిషన్ల ప్రక్రియ బుధవారం నుండి ప్రారంభమైంది. మొదటిరోజు సుమారు 520మంది విద్యార్థులు రావాల్సి ఉండగా 476 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఆర్.కె.వ్యాలీ డైరెక్టరు కె.సంధ్యారాణి మాట్లాడుతూ క్యాంపస్‌లో విద్య, వసతుల గురించి వివరించారు. అదే విధంగా మొదటి, రెండో విద్యార్థికి రిజిస్ట్రేషన్ ఫారాలను డైరెక్టరు అందించి అభినందనలు తెలిపారు.కార్యక్రమంలో ఓఎస్డీ ఛాన్స్‌లర్ వైఎస్ గంగిరెడ్డి, ఏవో డాక్టర్ మహబూబ్ జిలాని, అకడమిక్ డీఎన్ సి.హెచ్.రత్నకుమారి, స్టూడెంట్ వెల్ఫేర్ డీఎన్ ఇమ్రాన్ షరీఫ్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటరు కోటేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీలకు సెల్‌ఫోన్‌లు పంపిణీ చేసిన ఎంపిపి

రామాపురం.అక్టోబర్ 12 ప్రభాతవార్త



స్థానిక ఎంపిడివో సభా భవనంలో బుధవారం మండల అధ్యక్షురాలు విజయలక్ష్మి చేతులు మీదుగా ఐసిడిఎస్ సిడిపిఓ పద్మావతి సమక్షంలో సెల్‌ఫోన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళ శిశు సంక్షేమ శాఖకు అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో వైఎస్ఆర్ పోషణ తో గర్భవతులకు పిల్లలకు పౌష్టికాహారం అందజేస్తుందన్నారు. ప్రతి తల్లికి బిడ్డకు సంరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సత్యానందం, ఎంపిడివో హైదర్‌వల్లి, మండల ఉపాధ్యక్షుడు రవిశంకర్ రెడ్డి సర్పంచ్ నాగభూషణ్ రెడ్డి, గువ్వలచెరువు ఎంపిటిసి మౌలాలి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్‌లు అన్నపూర్ణమ్మ, పద్మజ, అంగన్‌వాడీ టీచర్‌లు, తదితరులు పాల్గొన్నారు.

## 16వ వార్డులో సీసీ రోడ్డు పనులు త్వరితగతిన పూర్తి చేస్తాం

– వార్డు ఇన్‌ఛార్జ్ సుభోద్ కుమార్ రెడ్డి

బద్వేలు అర్బన్, అక్టోబరు 12 ప్రభాతవార్త :



మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డులో సీసీ రోడ్డు పనులు ఈ నెల 11వ తారీఖు నుండి శరవేగంగా పనులను ప్రారంభించారు. మేదర కాలనీతో పాటు వార్డులోని పలు వీధులలో సీసీ రోడ్లు నాణ్యతగా నిర్మించేందుకు అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ నిమ్మకాయల మణి, ఇన్‌ఛార్జ్ సుభోద్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వార్డుల్లో సమస్యలను పరిష్కరించే విధంగా తాము కృషి చేస్తామని, మున్సిపాలిటీ ఎన్నికల్లో వార్డు ప్రజలకు ఇచ్చిన హామీలలో భాగంగా సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువ పనులను నాణ్యతగా చేపట్టి వార్డు ప్రజలకు మెరుగైన సేవలందించే విధంగా తాము కృషి చేస్తామన్నారు. సీసీ రోడ్డు పనులు సిమెంట్ కొరతతో కొంత మేరకు జాప్యం జరిగిందని, వార్డులో అన్ని వీధులలో సీసీ రోడ్లు పనులు త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. వార్డులలో సీసీ రోడ్డు పనులు ప్రారంభించడం పట్ల పలువురు వార్డు ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి మున్సిపాలిటీ అభివృద్ధి కొరకు మంజూరు చేసిన రూ.130 కోట్ల ప్రత్యేక నిధులలో 16వ వార్డులో సీసీ రోడ్డు పనులను చేపట్టడం జరిగిందని వార్డు కౌన్సిలర్ మణి, ఇన్‌ఛార్జ్ సుభోద్ కుమార్ రెడ్డి తెలిపారు.

## వాహనదారులు సంబంధిత పత్రాలు ఉంచుకోవాలి

రైల్వేకోడూరు, అక్టోబరు 12 ప్రభాతవార్త



రైల్వేకోడూరు పట్టణంలో వాహనదారులు సంబంధిత వాహన పత్రాలను దగ్గర ఉంచుకోవాలని రైల్వేకోడూరు ఎస్ఐ-1 మోహన్‌కుమార్‌గౌడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలో పలు వాహనాలకు ఆయన జరిమానా విధించారు. వాహనదారులు ఎప్పుడు వాహన నియమ నిబంధనలను పాటించాలని అన్నారు. ఎవరైనా పత్రాలు లేకుండా లైసెన్సులు లేకుండా ఉంటే ప్రభుత్వ నిబంధనల ప్రకారం జరిమానా విధిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్యంతో విద్యను అభ్యసిస్తే విజయం మీదే

కడప ఎడ్యుకేషన్, అక్టోబరు 12, ప్రభాతవార్త:



విద్యార్థుల చదువే తల్లిదండ్రులకు ఆస్తి. విద్యకు మించిన ఆస్తి మరొకటి లేదు. విద్యార్థుల ఉన్నత చదువులకు వారి పేదరికం అడ్డు కారాదు అన్నదే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి డా.అంబవరం ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం కడప నగరంలోని ప్రాథమిక పాఠశాల మరియు మున్సిపల్ ఉన్నత పాఠశాల మరియు మున్సిపల్ ఉన్నత పాఠశాల సాయిపేటను జిల్లా ఎస్ఎస్ పీవో సందర్శించారు. నాడు-నేడు 2వ దశలో సుమారు 85లక్షల రూపాయలత నిధులతో ఏడు అదనపు తరగతి గదులకు నిర్మాణం జరుగుతుంది. ఇందులో సుమారుగా 600 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. విద్యార్థులకు సరిపడా తరగతి గదులు అదే విధంగా వివిధ రకాల మౌలిక వసతులు కల్పిన దిశగా రాష్ట్ర ప్రభుత్వం మనబడి, నాడు-నేడు కార్యక్రమం ద్వారా విద్యార్థులకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించారు. డా.అంబవరం ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తూ ఎన్నో విద్యా సంస్కరణలు ప్రవేశపెట్టడం జరిగింది. ప్రధానంగా మనబడి నాడు-నేడు, జగనన్న విద్యా కానుక, జగనన్న అమ్మ ఒడి, జగనన్న గోరుముద్ద లాంటి బృహత్తర కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు వారి యొక్క ఉన్నత చదువులకు పేదరికం అడ్డు కారాదు అనే సదుద్దేశంతో ఇలాంటి గొప్ప కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం జరిగింది. వీటిని అన్నిటినీ సద్వినియోగం చేసుకొని ప్రతి విద్యార్థి ఒక లక్ష్యంతో లక్ష్య సాధన కోసం ప్రయత్నం చేస్తే సాధించలేనిది ఏదీ లేని అందుకు తగ్గ మనస్తత్వం, వ్యక్తిత్వం అలవరుచుకోవాలని ఆయన తెలిపారు. అదే విధంగా ప్రతి విద్యార్థి లక్ష్యం మూడు విధాలుగా నిర్ణయించుకోవాలని అందులో మొదటి లక్ష్యంగా ప్రతి విద్యార్థి వారు చదివే పాఠశాలకు అక్కడ ఉండే ఉపాధ్యాయులకు మరియు మీరు నివాసం ఉండే గ్రామానికి మీ తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తెచ్చే విదంగా ఉండాలని, 2వ లక్ష్యంగా మీరు ఒక ఉన్నతమైన స్థానంలో స్థిరపడిన తరువాత మళ్లీ ఇదే పాఠశాలకు ముఖ్య అతిథిగా విచ్చేసి అక్కడున్న విద్యార్థులనుద్దేశించి ప్రసంగించాలి. 3వ లక్ష్యంగా ప్రతి విద్యార్థి ఒక ఉన్నతమైన స్థానంలో స్థిరపడిన తరువాత మీరు పెట్టే సంతకం ఒక ఆటోగ్రాఫ్ కావాలని అటువంటి ఉన్నతమైన లక్ష్యాలను నిర్దేశించుకోవాలని అటువంటి లక్షణ సాధనకై కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని ఆ ప్రయత్నంలో సఫలీకృతం అవుతారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఉపవిద్యాశాఖాధికారి రాజగోపాల్‌రెడ్డి, ఎస్టీయూ టీచర్స్ అసోసియేషన్ కోశాధికారి ఇలియాస్ బాషా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బాణసంచా దుకాణాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి


వేంపల్లె, అక్టోబరు 12, ప్రభాతవార్త :



దీపావళి బాణసంచా దుకాణాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి అని వేంపల్లె తహసీల్దారు చంద్రశేఖర్‌రెడ్డి సూచించారు. బుధవారం తహసీల్దారు కార్యాలయంలో పోలీసు, అగ్నిమాపక, విద్యుత్ శాఖల అధికారులతో ఆయన సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీపావళి సందర్భంగా ఏర్పాటు చేసే దుకాణాల్లో వ్యాపారులు నియమ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. అధికారులు నిర్దేశించిన స్థలంలోనే బాణసంచా దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. నిబంధనలు అతిక్రమించి దుకాణాలు ఏర్పాటు చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ డీఈ శ్రీకాంత్, అధికారులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి విరాళం ఇచ్చిన మండిపల్లి

రాయచోటి.అక్టోబర్ 12 ప్రభాతవార్త



రాయచోటి పట్టణం ఎస్ఎన్ కాలనీలోని మండిపల్లి భవన్‌లో తెలుగుదేశం పార్టీ యువనాయకుడు మండిపల్లి రామ్‌ప్రసాద్ రెడ్డి బుధవారం రామాలయ నిర్మాణానికి విరాళం అందజేశారు. గాలివీడు మండలం పేరంపల్లి పంచాయతీ వడ్డెపల్లెలో నూతనంగా నిర్మిస్తున్న రామాలయ నిర్మాణానికి ఆ గ్రామ ప్రజలకు 10 వేల రూపాయలు అందజేశారు. ఆలయ నిర్మాణం చురుగ్గా చేపట్టాలని ప్రజలను ఆయన కోరారు. రాయచోటి నియోజకవర్గంలో ప్రజల సమస్యలను తాను శక్తివంచన లేకుండా పరిష్కరించడానికి ప్రజలకు అందుబాటులో అన్ని వేళలా అందుబాటులో ఉంటానన్నారు. కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## హసనాపురం శివాలయం నందు కమిటీ ఏర్పాటు చేయాలి

రామాపురం, అక్టోబర్ 12 ప్రభాతవార్త

రామాపురం హసనాపురం శివాలయం అభివృద్ధి కోసం కమిటీ ఏర్పాటు చేయాలని గతంలో భక్తులు కోరిక మేరకు ఈనెల 20వ తారీఖున ఉదయం 10 గంటలకు హసనాపురం. శివాలయం పురాతన వెలసిన శివపార్వతుల భక్తులు అందరూ రావాలని క్లాస్ వన్ కాంట్రాక్టర్ పప్పి రెడ్డి చంద్ర మోహన్ రెడ్డి జరుగు చలమారెడ్డిలు కోరారు. శివాలయం అభివృద్ధి కోసం కమిటీ ఏర్పాటు జరుగుతున్న సమయంలో దేవుని అనుగ్రహంతో భక్తులు రావాలని కోరడమైనది. 20వ తేదీన రాయచోటి నియోజకవర్గం లోని అన్ని మండలాల శివభక్తులు పాల్గొనాలని వారు తెలిపారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

వేంపల్లె, అక్టోబరు 12, ప్రభాతవార్త :



పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మలేరియా సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య అన్నారు. తాళ్లపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వేంపల్లె హరిజనవాడలో బుధవారం లార్వా సర్వే చేసి దోమల నివారణ మందు పిచికారి చేశారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లాడుతూ దోమలు కుట్టకుండా జాగ్రత్త పడాలని తెలిపారు. ఎవరైనా డెంగ్యూ లక్షణాలు ఉన్నట్లు తేలితే రక్తపరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు భాస్కర్, లక్ష్మిదేవి, రాణి, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి

– ఊపిరితిత్తుల వైద్య నిపుణులు డా॥ వెంకట సందీప్

బద్వేలు అర్బన్, అక్టోబరు 12 ప్రభాతవార్త :



బద్వేలు ప్రాంత ప్రజలకు ఉచిత వైద్య సేవలందించే లక్ష్యంతో కృషి చేస్తున్నామని శ్రీ శ్రీనివాస హాస్పిటల్ ఊపిరితిత్తుల వైద్య నిపుణులు డా॥ దర్బగుడి వెంకట సందీప్ అన్నారు. ఈ సందర్భంగా బుధవారం వార్త విలేకరితో డా॥ వెంకట సందీప్ మాట్లాడుతూ ఈ నెల 18వ తారీఖున నెల్లూరు రోడ్‌లోని శ్రీ శ్రీనివాస హాస్పిటల్ నందు ఊపిరితిత్తుల సమస్యలు, దగ్గు, జలుబు, ఆయాసం, గల్లలో రక్తం పడుట, ఛాతి నొప్పి, ఆస్తమా, టీబి (క్షయ), ఇస్నోఫిల్యా, ఊపిరితిత్తుల చుట్టూ నీరు చేరడం, విష జ్వరాలు, బీపి, షుగర్, థైరాయిడ్ వంటి సమస్యలతో పాటు పలు సమస్యలకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని బద్వేలు ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఊపిరితిత్తుల సమస్యలు ఉన్న వారు పాత రిపోర్టులు ఉంటే వెంట తీసుకురావాలన్నారు.

## విద్యార్థులు సానుకూల దృక్పథంతో గమ్యస్థానాన్ని చేరుకోవాలి

– రిసోర్స్ పర్సన్ సురేష్ నటరాజన్

రాయచోటి, అక్టోబర్ 12ప్రభాతవార్త:



విద్యార్థులు సానుకూల దృక్పథంతో ఆలోచించి గమ్యస్థానానికి చేరుకోవాలని ముఖ్య రిసోర్స్ పర్సన్ ప్రముఖ కార్పొరేట్ ట్రైనర్ సురేష్ నటరాజన్ అన్నారు. రాయచోటి పట్టణం శ్రీసాయి ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం జరిగిన పాజిటివ్ థింకింగ్ అవగాహన సదస్సులో సురేష్ నటరాజన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ మంచిని గుర్తించాలంటే చెడు ఏమిటో తెలియవలసిందేనని నకారాత్మకత ద్వారా సకారాత్మకత ప్రాప్తిస్తుందని వివరించారు. చీకటి ఉన్నప్పుడే వెలుగు తెలుస్తుందని, కావున కష్టాలు ఉన్నప్పుడు ధనాత్మక ఆలోచనలతో ముందడుగులు వేసి విజయ శిఖరాలను చేరుకోవాలని సురేష్ నటరాజన్ తెలియజేశారు. సమావేశంలో శ్రీసాయి విద్యాసంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ పనిమొదలు పెడితే తప్పులు జరిగిపోతాయేమోనని భయపడితే కార్యారంభం ఆగిపోయి అప్పుడే ఈ ప్రపంచానికి కానుకలుగా ఇవ్వాల్సిన అద్భుతమైన నూతన ఆవిష్కరణ జరగకుండా ప్రతి ఒక్కరి జీవితంలో అభివృద్ధి ఆగిపోతుందన్నారు. కావున ప్రతి విద్యార్థి కృషి పట్టుదల, క్రమశిక్షణతో కూడిన ఆలోచన ధోరణితో అద్భుతమైన ఫలితాలు సాధించవచ్చని ఆ సాధనలో కష్టాలు ఎదురై తప్పుడు జరిగిన సంకల్ప శుద్ధితో దృఢమైన దీక్షతో ముందుకు సాగిపోతూ ఉండాలని విద్యార్థులకు సూచించారు. ఒక దశలో విజయానికి చేరువైనప్పుడు తప్పుడు చేసిన మేలు ఏమిటితో తెలుసుకొని మరికొన్ని విజయాలను అందుకుంటామని వివరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. బాలాజీ, వైస్ ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ రెడ్డి, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అన్ని ప్రాంతాల అభివృద్ధికి మూడు రాజధానులు అవసరం

వైసిపి లీగల్ సెల్ అధ్యక్షులు రాఘవరెడ్డి

కడప, అక్టోబర్ 12 ప్రభాతవార్త



రాయలసీమతో పాటు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో అభివృద్ధి చెందాలంటే మూడు రాజధానులు ఎంతైనా అవసరమని వైసిపి కడప పార్లమెంటు లీగల్ సెల్ అధ్యక్షులు, కడప కోర్టు మాజీ న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు రాఘవ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో రాజకీయ పార్టీలు ,ప్రజా సంఘాలు, మేధావులు ఆధ్వర్యంలో 3 రాజధానులు పై రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజల మనోభావాలు తెలుసుకోకుండా అమరావతిని రాజధాని చేసి రాయలసీమకు తీరని ద్రోహం చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు .అలాగే పాడి పంటలు పండే ప్రాంతాన్ని అన్యాయంగా అమరావతి పేరుతో తెలుగుదేశం పార్టీ నాయకులు రియలెస్టేట్ ద్వారా ఆ ప్రాంత భూములను కొనే విధంగా ఏర్పాటు చేశారన్నారు .రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రతి సంక్షేమ కార్యక్రమాలను కోర్టుల ద్వారా తెలుగుదేశం అడ్డుకుని అభివృద్ధికి ఆటంకం కలిగిస్తున్నారని ఆయన అన్నారు. మూడు రాజధానులు ద్వారా అన్ని ప్రాంతాల ప్రజలు అభివృద్ధి చెందుతారని ఆయన పేర్కొన్నారు .రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తీర్మానాన్ని ప్రజలందరూ మద్దతు తెలపాలని ఆయన కోరారు.గతంలో జిల్లా న్యాయవాదులు హైకోర్టుకు ఎన్నో ఉద్యమాలు చేశారని కానీ అప్పటి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని కాగా ప్రస్తుతం ముఖ్యమంత్రి జగన్ మూడు ప్రాంతాలు అభివృద్ధి చెందాలంటే వికేంద్రీకరణ అవసరం అన్నారు.రాయలసీమ ప్రాంతం అభివృద్ధికై అన్ని రాజకీయ పార్టీలు వికేంద్రీకరణకు మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు.సమావేశంలో నగర మేయర్ సురేష్ బాబు,కార్మిక నాయకుడు సిహెచ్ చంద్రశేఖర్ రెడ్డి, న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు రామలింగారెడ్డి ,వైయస్సార్ పార్టీ లీగల్ సెల్ నాయకుడు శివ శంకర్ రెడ్డి పాల్గొన్నారు.

## వైసిపి దుష్ట పరిపాలనకు చమరగీతం పాడుదాం

బాదుడే బాదుడు కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి



రాయచోటి, అక్టోబర్ 12 ప్రభాతవార్త :

రాష్ట్రంలో అవినీతి,అరాచక పాలనను సాగిస్తున్న వైసిపి ప్రభుత్వానికి చమరగీతం పాడుదామని రాయచోటి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్,మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు.బుధవారం రాయచోటి మండల పరిధిలోని వరిగ సాపిరెడ్డిగారిపల్లె గ్రామంలో బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన గ్రామంలోని బలిజపల్లి,కురవపల్లి,సాపిరెడ్డి గారిపల్లెల్లో ఇంటింటికి తిరిగి వైసిపి ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక పాలన గురించి,అవినీతి అక్రమాల గురించి ప్రజలకు వివరించారు.జగన్ ప్రభుత్వంపై విసిగి పోయిన ప్రజలు టిడిపి గూటికి చేరుతున్నారని చెప్పారు.వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి పెరిగిన నిత్యావసర వస్తువులు ధరలు,బస్సు చార్జీలు,పెట్రోల్,డీజిల్,వంటగ్యాస్,కరెంటు చార్జీలు,ఇంటి పన్నులు విపరీతంగా పెరగడంతో సామాన్య ప్రజలు అల్లాడిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రాబోవు ఎన్నికలలో టిడిపి తప్పక అధికారంలోకి వస్తుందని,పార్టీ విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్ భాషా, రాయచోటి రూరల్ అధ్యక్షులు మురికినాటి వెంకటసుబ్బారెడ్డి, రాయచోటి పట్టణ అధ్యక్షులు బోనమాల ఖాదర్ వలి, సాయి ప్రతాప్ గ్రామ కార్యకర్తలు రామాంజనేయులు,ఆంజనేయులు,హనుమంతు రెడ్డి,నరసింహులు, మాజీ సర్పంచ్ జిలానిబాషా,రవి,రామ్మోహన,రామ్మోహన్ రెడ్డి, రాజంపేట టిడిపి కార్యదర్శి బాబు రెడ్డి,రవిరెడ్డి,అజంతుల్లా మంజూర్, సాయి ప్రముక్ పాల్గొన్నారు.

## అర్హులందరికి సంక్షేమ పథకాలు

ఎమ్మెల్యే రాచమల్లు

ప్రొద్దుటూరు, అక్టోబర్12, ప్రభాతవార్త:



వైయస్ఆర్ కాంగ్రెసు పార్టీ ప్రభుత్వంలో మనప్రియతమ ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో తనమన బేధంలేకుండా పార్టీలకు అతీతంగా అర్హతే ప్రమాణంగా ప్రతి అర్హుడికి సంక్షేమ పథకాలు అందుతున్నందుకు వైసిపి ప్రభుత్వంలో,ఆయన వెంటమేము ఉన్నందకు ఎంతో గర్వంగా ఉన్నదని ఎమ్మెల్యే రాచమల్లుశివప్రసాదరెడ్డి అన్నారు.మండల వెలుగు కార్యాలయంలో బుదవారం మూడవ విడత వైయస్ఆర్ చేయూత పథకంలో మండల పరిధిలోని 1689 మంది అర్హులైన మహిళలకు రూ.31668750లు చెక్కును మండల సమాఖ్య ఆద్వర్యంలో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి,మండల ఉపాధ్యక్షులు వెలవలి నారాయణరెడ్డిలు మహిళలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చెప్పిన మాటకు కట్టుబడి మాటతప్పకుండా హామీలు నేరవేర్చిన ముఖ్యమంత్రి దేశంలో ఎవరైనా ఉన్నారంటే అది కేవలం మన జగనన్నే అని తెలుపుతూ,ప్రతి పథకంలో మహిళలకే పెద్దపీట కావున ప్రతి మహిళ ఆయనను గుర్తుపెట్టుకోవాలని మళ్ళీ ఆయననే మహిళలు ఎన్నుకుంటే మరింత వెలుగులు వారి జీవితాలలో జిమ్ముతాయని పెర్కొన్నారు.చంద్రబాబు ఇచ్చి మాటను తప్పి మహిళను మోసం చేశాడని గుర్తుచేశాడు.మండల ఉపాధ్యక్షులు నారాయణరెడ్డి మాట్లాడుతూ మహిళల అభివృద్ధే సమాజ అభివృద్ధని మానాయకుడు మన ముఖ్యమంత్రి జగనన్న నమ్మి అన్ని పథకాలలో మహిళలకే పెద్దపీట వేశారని,ఆయన మహిళలపైన పెట్టుకున్న నమ్మకంను ఒమ్ము చేయరాదని ప్రతి మహిళా పార్టీలకు అతీతంగా బాగా ఆలోచించి రాబోవు ఎన్నికల్లో ఓటు వేయాలని,జగనన్నను మహిళలే మళ్ళీమళ్ళీ గెలిపించుకుంటారని మూడు దశాబ్దాలు మనరాష్ట్రాన్ని పాలించాలని ఆశాభావంను వ్యక్తంచేశారు.ముఖ్యమంత్రి జగన్ చిత్రపటానికి మహిళలతో కలిసి పాలాభిషేకం చేశారు.ఈకార్యక్రమంలో యంపిపి సలోమి, జడ్పిటిసి సభ్యురాలు అంజనీకుమారి,ఉపాధ్యక్షురాలు సుబ్బరత్నమ్మ,యంపిటిసి సభ్యులు సుభాషిణి,సర్పంచ్‌లు లక్ష్మీదేవి,గోవర్ధన్‌రెడ్డి,యంపిడిఓ సయ్యద్‌హుస్నీషా,తాసిల్దార్ ఇంద్రాణి,వైకాపా నాయకులు ,ఏపియం జయరాజు,మండల సమాఖ్య అధ్యక్షురాలు నాగమ్మ మహిళా సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికే గడప గడప కార్యక్రమం

ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

పీలేరు, అక్టోబర్ 12 ప్రభాతవార్త :



ప్రజల అవసరాలను గుర్తించి వారి సమస్యలను గుర్తించేందుకే గడప గడప కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని మసీదు వీధి, కొత్తపేట వీధి, పాతకోట వీధి, సదుం కాలువల్లో పర్యటించి ప్రజల నుంచి ఫిర్యాదులు అందుకోవడమే కాకుండా వారి సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ డాక్టర్ అబీబ్‌బాషా, జడ్పిటిసి రత్న శేఖర్‌రెడ్డి, మార్కెట్‌కమిటీ ఛైర్మెన్ గిరిధర్‌రెడ్డి, స్టాంపుల నరసింహారెడ్డి, షరీఫ్, జిల్లా సభ్యుల కోఆప్షన్ సభ్యులు షఫి, ఆనంద్, ఉదయ్, ఎల్లప్ప పాల్గొన్నారు.

## రేకం సుబ్బరాయుడును పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

రామాపురం.అక్టోబర్ 12 ప్రభాతవార్త



మండలంలోని కసిరెడ్డి గారిపల్లె ఎంపిటిసి రేకం నారాయణ తండ్రి రేకం సుబ్బరాయుడు ఇటీవల స్టెంట్ వేసుకుని శ్రీమన్నారయణ స్కూల్ దగ్గర విశ్రాంతి తీసుకుంటున్నారని స్థానిక నాయకులు ద్వారా విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథరెడ్డి రేకం సుబ్బరాయుడును పరామర్శించి ఆరోగ్య పరిస్థితులు గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే గువ్వలచెరువుకు చెందిన పుల్లయ్య ఇటీవల మధుమేహ వ్యాధితో కుడికాలు తొలగించారు. ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న అతనని పరామర్శించి పుల్లయ్య కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట రేక నారాయణ, రాజు, అంజి పాల్గొన్నారు.

## పెన్నా నదిలో గుర్తుతెలియని యువకుడు మృతదేహం

బద్వేలు, అక్టోబరు 12 ప్రభాతవాస్త :



సిద్దవటం మండలంలోని వెంకటాయపల్లె గ్రామ సమీపాన పెన్నానదిలో గుర్తు తెలియని యువకుని మృతదేహం లభ్యమైంది. మృతి చెందిన యువకుడి చేతికి వెండి బ్రాస్‌లెట్, భారతి అనే ఆంగ్ల అక్షరంతో బ్రాస్‌లెట్ ధరించి ఉన్నాడు. యువకుడి వయసు 27 సంవత్సరాలు ఉంటుందని అంచనా వేశారు. విషయం తెలిసిన వెంటనే సిద్దవటం ఎస్ఐ తులసి నాగ ప్రసాద్ సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని కడప రిమ్స్‌కు తరలించడం జరిగింది. సంఘటనపై కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నారు.

## దివ్యాంగుల సమస్యలపై వీల్ ఛైర్‌లో సీఎం క్యాంప్ ఆఫీసుకు

బద్వేలు రూరల్, అక్టోబరు 12 ప్రభాతవార్త :



దివ్యాంగుల సమస్యలపై తాడేపల్లిలోని ముఖ్యమంత్రి కార్యాలయానికి వైఎస్సార్ జిల్లా బద్వేలు నుండి రాజన్న డిజేబుల్ ట్రస్ట్ అధ్యక్షులు భీమునిపాటి వెంకట సుబ్బయ్య ట్రై సైకిల్‌లో సోమవారం బయల్దేరి వెళ్ళడం జరిగింది. బుధవారం కృష్ణా జిల్లాకు చేరుకొని ఎంపీ నందిగామ సురేష్‌ను కలిసి వికలాంగుల సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయాలని గత కరోనా లాక్‌డౌన్ సమయంలో ఇచ్చిన హామీలకై నేడు ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి కార్యాలయానికి వెళుతున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివ్యాంగుల సమస్యలను పట్టించుకునే వారే కరువయ్యారని, ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డికి తమ సమస్యలను తెలియజేసేందుకే వారం రోజుల పాటు ట్రై సైకిల్ పై కృష్ణా జిల్లాకు చేరుకున్నట్లు తెలిపారు. నేడు కనక దుర్గమ్మ అమ్మవారి గుడి వద్ద నుండి తాడేపల్లి సీఎం క్యాంప్ ఆఫీసుకు వెళ్ళి ముఖ్యమంత్రికి తమ సమస్యలను తెలియజేయనున్నట్లు పేర్కొన్నారు.